ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

సుఖ అక్షరం


సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

గురువారం 1 మే 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 44 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## భూదాన్ భూముల కేసులో ఐపీఎస్‌లకు చుక్కెదురు





### ఉగ్రవాదం అణచివేతలో సైన్యానికి

# పూర్తి స్వేచ్ఛ

- సైన్యం నిర్ణయం మేరకు ఆపరేషన్ నిర్వహణ
- భారత సైన్యం శక్తి సామర్థ్యాలపై అపార నమ్మకం
- ఉన్నతస్థాయి సమీక్షలో ప్రధాని మోడీ విస్పష్ట ప్రకటన

న్యూఢిల్లీ,

ఉగ్రవాదాన్ని అణిచివేసే విషయంలో సైనిక దళాలకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నట్టు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రకటించారు. ఆపరేషన్ నిర్వహణ, సమయం, తేదీ, టార్గెట్‌లను సైన్యమే నిర్ణయిస్తుందని, భారత దళాల సామర్థంపై తమకు పూర్తి విశ్వాసం ఉందని చెప్పారు. పహల్గాం దాడి అనంతర పరిణామాలు, భద్రత, సన్నద్ధతపై ప్రధానమంత్రి తన నివాసంలో మంగళవారం సాయంత్రం కీలక సమావేశం నిర్వహించారు. సుమారు గంటన్నర సేపు ఈ సమావేశం జరిగింది. పహల్‌గామ్‌లో ఉగ్రవాదులు దారుణ మారణహోమానికి పాల్పడి వారం రోజులు పూర్తయింది. ఈ ఘటనలో 26 మంది పర్యాటకులు మృత్యువాత పడ్డారు. ఈ దాడి తర్వాత కేంద్రం పాకిస్థాన్‌కు బుద్ధి వచ్చేలా పలు నిర్ణయాలు తీసుకుంటోంది. తాజాగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నివాసంలో ఉన్నతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మోదీ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాద నిర్మూలనకు దృఢచిత్తంతో ఉన్నమని ప్రధాని

మిగతా 2 లో..



## తెలంగాణ టెన్త్ ఫలితాలు విడుదల

- 92.78 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత
- 94.26 శాతంతో బాలికల పైచేయి
- మహబూబాబాద్ ఫస్ట్..వికారాబాద్ లాస్ట్
- ఫలితాలు విడుదల చేసిని సిఎం రేవంత్

4 లో

### తెలంగాణ ఇస్తే పదేళ్లు

# దోపిడీ చేశావ్

- మళ్లీ మమ్ములనే విలన్ అంటావా..
ఏం చేస్తున్నవో ఏమో..చేస్తలేమో సభకు వస్తే కదా తెలిసేది
కేసీఆర్ విమర్శలను తిప్పికొట్టిన సీఎం రేవంత్



హైదరాబాద్,ఏప్రిల్30

భారాస రజతోత్సవ సభకు తాము సంపూర్ణంగా సహకరించినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గతంలో బిఆర్ఎస్ ఇలా ఎప్పుడూ చేయలేదన్నారు. రవీంద్రభారతిలో నిర్వహించిన బసవేశ్వర 892 జయంతి వేడుకల్లో పాల్గొని ప్రసంగించారు. పదో తరగతి పరీక్ష ఫలితాలను విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇటీవల భారాస రజతోత్సవ వేడుకల్లో మాజీ సీఎం కేసీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై చేసిన విమర్శలపై సీఎం దీటుగా స్పందించారు. ప్రతిపక్ష

మిగతా 2 లో..



## సిఎస్‌గా రామకృష్ణారావు బాధ్యతలు స్వీకరణ

అభినందనలు తెలిపిన మాజీ సిఎస్ శాంతికుమారి

వివరాలు 4

## ఎల్‌వోసి వద్ద వరుసగా పాక్ కవ్వింపులు

దీటుగా జవాబు ఇస్తున్న భారత్ సైన్యం

వివరాలు 4

### ఆపరేషన్ కగార్‌పై మంత్రి

# సీతక్క రియాక్షన్



# రూ.500 నోటు రద్దు?

ఇకపై ఏటీఎంలలో రూ.200, రూ100 నోట్లే..

ఆర్బీఐ కీలక నిర్ణయం..!



## పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు..



# తెలంగాణ టెన్త్ ఫలితాలు విడుదల

హైదరాబాద్,ఏప్రిల్30

తెలంగాణలో పదో తరగతి ఫలితాలు విడుదలయ్యాయి. టెన్త్ ఫలితాలను ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి బుధవారం రవీంద్రభారతిలో విడుదల చేశారు. 92.78 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. గతేడాది కంటే 1.47 శాతం అధికంగా విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు జరిగిన పది పరీక్షలకు దాదాపు 5 లక్షల మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పలువురు మంత్రులతో కలిసి సీఎం విడుదల చేశారు. ఫలితాల్లో 92.78 శాతం ఉత్తీర్ణత నమోదైంది. గతేడాది కంటే ఈసారి 1.47 శాతం అధికంగా ఉత్తీర్ణత నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఈ ఫలితాల్లోనూ బాలికలే పైచేయి సాధించారు. 94.26 శాతం మంది బాలికలు ఉత్తీర్ణత కాగా.. 91.32 శాతం మంది బాలురు పాసయ్యారు. అత్యధికంగా గురుకుల పాఠశాలల్లో 98.7 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా.. ప్రైవేటు- పాఠశాలల్లో 94.21 శాతం విద్యార్థులు పాసయ్యారు. ఈసారి సబ్జెక్టుల వారీగా మార్కులు, గ్రేడ్లను ఎస్ఎస్‌సీ బోర్డు ఇచ్చింది.పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 3 నుంచి 13వ తేదీ వరకు జరగనున్నాయి. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు జరుగుతాయని ఎస్ఎస్‌సీ బోర్డు ప్రకటించింది. ఫీజు చెల్లింపునకు తుది గడువు మే 16గా నిర్ణయించారు. రీకౌంటింగ్, రీ వెరిఫికేషన్‌కు మే 15వరకు అవకాశం కల్పించారు. ఇందుకోసం సబ్జెక్టుకు రూ.500 చొప్పున చెల్లించి రీకౌంటింగ్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు. సబ్జెక్టుకు రూ.వెయ్యి చొప్పున చెల్లించి రీవెరిఫికేషన్‌కు దరఖాస్తుకు అవకాశం కల్పించారు. ఈ ఏడాది రెండు ప్రైవేటు- పాఠశాలల్లో ఒక్క విద్యార్థి కూడా పాస్ కాలేదు. ఈ ఫలితాల్లో మహబూబాబాద్ జిల్లాలో అత్యధికంగా 99.29శాతం ఉత్తీర్ణత నమోదు కాగా.. వికారాబాద్‌లో అతి తక్కువగా 73.97శాతం ఉత్తీర్ణత నమోదైంది. పదో తరగతిలో ఈసారి కొత్తగా సబ్జెక్టుల వారీగా మార్కులతో పాటు గ్రేడింగ్ కూడా ఇచ్చారు. ఈ విధనంగా మార్కుల మెమోలు జారీ చేయనున్నారు. మార్కుల మెమోలపైనా సబ్జెక్టుల వారీగా రాత పరీక్షలు, ఇంటర్నల్ పరీక్షల మార్కులు, మొత్తం మార్కులు, గ్రేడ్ పొందుపరిచారు విద్యార్థి పాసయ్యారా..? ఫెయిల్ అయ్యారా...? అనేది మాత్రమే ఫలితాలలో కనిపిస్తుంది. ఇంకా బోధనేతర కార్యక్రమాల (కో కరిక్యులర్ యాక్టివిటీ-స్)లో విద్యార్థులకు గ్రేడ్లు ఇస్తారు. ప్రస్తుతం సిబిఎస్ఇలో సబ్జెక్టులవారీగా మార్కులు, గ్రేడ్లను ముద్రిస్తున్నారు. వాల్యూ ఎడ్యుకేషన్ అండ్ లైఫ్ ఎడ్యుకేషన్, వర్క్ అండ్ కంప్యూటర్ ఎడ్యుకేషన్, ఆర్ట్ అండ్ కల్చరల్ ఎడ్యుకేషన్, ఫిజికల్ అండ్ హెల్త్ ఎడ్యుకేషన్ అనే నాలుగు కో కరిక్యులర్ యాక్టివిటీ-స్‌కు సంబంధించిన గ్రేడ్లు కూడా ముద్రించారు.

# తెలంగాణ ఇస్తే పదేళ్లు దోపిడీ చేశావ్

మొదటిపేజీ తరువాయి

హోదా ఇచ్చిన ప్రజల వద్దకు ఎందుకు వెళ్లట్లేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వ పథకాలు నిలిపివేసినట్లు కేసీఆర్ చెబుతున్నారు. రైతుబంధు, రైతు రుణమాఫీ, ప్రజాపాలన ఆగిందా? అని ప్రశ్నించారు. తెలంగాణ ఇచ్చినందుకు కాంగ్రెస్ విలన్ అయిందా? అని మండిపడ్డారు. విప్లవకారుడు అంటే తుపాకీ పట్టుకోవాల్సిన అవసరం లేదని, విప్లవాత్మక మార్పు తెచ్చే ఎవరైనా విప్లవకారుడని ఆయన అన్నారు. రాహుల్ గాంధీ పై బసవేశ్వరుడు ప్రభావం ఎక్కువని సీఎం అన్నారు. ప్రభుత్వ తప్పిదాలు సరిదిద్దేలా ప్రతిపక్ష వ్యవస్థ ఏర్పాటు- చేసుకున్నామని అలాగే, ప్రజల అభివృద్ధి జీవన ప్రమాణాలు పెంచేలా రాజ్యాంగం ఏర్పాటు చేసుకున్నట్లు- ఆయన తెలిపారు. శాసన సభలో సభ నాయకుడిగా నేను, మంత్రులం అంతా పాల్గొన్నామని తెలిపారు. అయితే, నిన్నగాక మొన్న ఒకాయన వరంగల్ లో సభ పెట్టిండని, అయితే మాకేం అభ్యంతరం లేదన్నారు. ఇక సభకు ఎన్ని వందల బస్సులు అడిగితే అన్ని ఇవ్వండి అని మంత్రి పొన్నంకి చెప్పానని, అధికార పక్షమే కాదు.. ప్రతిపక్ష పార్టీ కూడా ఉండాలని అందుకు సహకరించామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. అయితే, సభలో ప్రజల సమస్యలు ఏదైనా ప్రస్తావించారా..? మా లోపాలు చెప్పినవా..? మంచిని అభినందించావా..? అని ప్రశ్నించారు. ప్రభుత్వం నుండి జీత భత్యాలు తీసుకుంటు-న్నారు.. ఏ చట్టంలో ఉన్నది, జీతాలు తీసుకుని పని చేయడం అని అంటూనే.. అన్ని వసతులు అనుభవిస్తూ, ప్రతిపక్ష పాత్ర పోషించకపోతే ఎలా అంటూ మండి పడ్డారు. అసెంబ్లీకి తాను రాను.. పిల్లల్ని పంపిస్తా అంటాడని సీఎం పేర్కొన్నారు. అయితే, మీరెందుకు మరి ప్రతిపక్ష నాయకుడిగా ఉండటం..? మీకు ఎక్కడిది మమ్మల్ని అడిగే హక్కు.. ప్రతిపక్ష హోదా నీకు ఎందుకు? ఫార్మ్ హౌస్ లో పడుకుని ఏం సందేశం ఇస్తున్నారు? అధికారంలో ఉంటే చెలాయిస్తాం.. లేదంటే అసెంబ్లీకే రాను అంటే ఎట్లా? మేము ఇచ్చినవి అగినయి అంటున్నావు.. ఏమి అగినయని సీఎం ప్రశ్నించారు .మీరు సభకు రారు... కాబట్టి మేం ఏం చేస్తున్నామో ఎట్లా తెలుస్తుంది? మీరు ఏ మత్తులో జోగుతున్నారో తెలియదు.. విద్వేష పూరిత ప్రసంగం చేసి.. ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నారాని సీఎం రేవంత్ ఆగ్రహించారు. పదేళ్లు మేమే అధికారంలో ఉంటాము.. అదే పదేళ్లు ఫార్మ్ హౌస్ లోనే ఉంటావు.. తర్వాత నీ చరిత్ర ఫార్మ్ హౌస్ లోనే పరిసమాప్తం అంటూ ఎద్దేవా చేసారు. మీ కుటుంబం పదేళ్లు దోచుకోలేదా..? దేని మీద చర్చ చేద్దామో చెప్పు, సభ పెడదాం రా.. ప్రతిపక్ష నాయకుడిగా నిర్ణయాల్లో తప్పులు ఉంటే చెప్పండి సరిదిద్దుకుంటామని సీఎం మాట్లాడారు. అలాగే విషం చిమ్మే మాటలు వద్దు, ఆయన మాటల్లో, కండ్లల్లో విషం.. విచక్షణ ఉండాలి కదా... ఏం మాట్లాడుతున్నామో అని అన్నారు. మేము తెలంగాణ ఇస్తే.. పదేళ్లు దోచుకుని మమల్ని విలన్ అంటున్నావని ఫైర్ అయ్యారు. ప్రజలు అనాలి.. మీరు తెలంగాణ ఇస్తే... ఆయన ఆగం చేశారని మమ్మల్ని అనాలి, నువ్వు కాదని సీఎం అన్నారు.

# శరవేగంగా రాజధాని పర్యటన ఏర్పాట్లు

మొదటిపేజీ తరువాయి

బుధవారం నాటికి పూర్తిచేస్తామని చెప్పారు. ప్రధాని పర్యటన ఏర్పాట్లను అధికారులతో కలిసి మంత్రి పరిశీలించారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. రూ.43 వేల కోట్ల పనులను ప్రధాని చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరుగుతుంది. రాజధాని కోసం కేవలం 50 రోజుల్లో ఒక్క సమస్య కూడా లేకుండా రైతులు భూములు ఇచ్చారు. అంతర్జాతీయ స్థాయిలో రాజధాని కట్టాలని సీఎం దిశానిర్దేశం చేశారు. సింగపూర్ సహకారంతో మాస్టర్ ప్లాన్ రూపొందించాం. 365 కి.మీ ట్రంక్ రోడ్లు, 1500 కి.మీ లే ఔట్ రోడ్లు నిర్మించేలా ప్లాన్ ఉంది. గతంలోనే రూ.41 వేలకోట్లకు పనులు ప్రారంభమయ్యాయి. 2019కు ముందు రూ.5 వేల కోట్ల బిల్లులు కూడా చెల్లించాం. గత ప్రభుత్వం రాజధానిపై మూడు ముక్కలాట ఆడింది. న్యాయపరమైన సమస్యలు లేకుండా ముందుకెళ్లేందుకు ఇంత సమయం పట్టింది. మూడేళ్లలో రాజధాని పనులు పూర్తి చేస్తాం. సోమవారం అమరావతి ప్రాంత రైతులతో సీఎం రెండుగంటలపాటు- మాట్లాడారు.

29 గ్రామాల రైతులను ప్రధాని సభకు రావాలని సీఎం స్వయంగా ఆహ్వానించారు. అమరావతిపై పార్లమెంట్‌లో చట్టం చేయాలని రైతులు కోరారు. ఈ అంశాన్ని పరిశీలించాలని అధికారులకు సీఎం సూచించారని నారాయణ తెలిపారు. అన్నీ సక్రమంగా సాగుతున్నాయి. ఇక రాజధాని నిర్మాణం వేగం పుంజుకుంటుందని మంత్రి అన్నారు.

# కాళేశ్వరంపై విమర్శలు మానండి

నిజామాబాద్,ఏప్రిల్30

తెలంగాణ అంటేనే ఒక గొప్ప చరిత్ర.. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయ్యాక రాష్ట్రానికి మరో చరిత్ర సృష్టించిందని, కానీ కాంగ్రెస్ పాలకులు దీనిని విఫల ప్రాజెక్టుగా చూపాలని చేస్తున్న ప్రయత్నాలు ఫలించవని ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. కాళేశ్వరం ద్వారా మన సత్తా ఏమిటో కెసిఆర్ రుజువు చేశారని అన్నారు. రాష్ట్రంలో ఒక అద్భుతం కాళేశ్వరంతో సాక్షాత్కరించిందని, ఎండా కాలంలోనూ చెరువుల్లో నీటిని నింపిన ఘనత కెసిఆర్‌దని అన్నారు. రాష్ట్ర ప్రజలను ఉన్నత స్థాయిలో నిలబెట్టాలన్న కేసీఆర్ ఆకాంక్షకు ప్రతిరూపంగా ప్రాజెక్టు నిర్మాణం సాగిందని అన్నారు. ఒక్క కాళేశ్వరం ప్రాజెక్టుతోనే 70 ఏళ్ల దరిద్రం వదలిందని అన్నారు. ఈ ప్రాజెక్టు వల్ల ఉత్తర తెలంగాణలో 37 లక్షల ఎకరాలకు సాగునీరు నిరంతరం అందుతుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ కడుతుంటే కాంగ్రెస్ వాళ్లు అప్పులు చేసి కట్టడం కూడా గొప్పేనా అంటూ హేళన చేశారని గుర్తు చేశారు. ఇప్పుడు నీటిని చూసి కళ్లు కుడుతున్నాయని అన్నారు. భవిష్యత్ తరాలు కేసీఆర్‌ను అపర భగీరథుడిగా చెప్పుకుంటాయని అన్నారు. అన్నారం, మేడిగడ్డ, కన్నెపల్లి, సుందిళ్ల ఈ మారుమూల గ్రామాలు నిన్నటి వరకు బాహ్య ప్రపంచానికి తెలియదని, ఈరోజు ఆ పల్లెల గురించి ప్రపంచం చెప్పుకుంటుందంటే ఆ గొప్పతనమంతా కేసీఆర్‌దే అన్నారు. 70 ఏళ్లుగా ఈ ప్రాంతాల మీదుగా గోదావరి జలాలు వృథాగా వెళ్లి సముద్ర గర్భంలో కలుస్తుంటే చూసుకుంటూ కూర్చున్న కాంగ్రెసోళ్లు ఇప్పుడు కాళేశ్వరం ప్రాజెక్టు కడితే.. విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా మత్స్యకారులు ఆర్థికంగా ఎంతో అభివృద్ధి చెందుతున్నారని, ఇప్పుడు తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి ప్రాంతాలు ఎలా ఉన్నాయో అంతకంటే ఎక్కువ రెట్టింపు కాళేశ్వరంతో రూపురేఖలు మారుతాయన్నారు. రాష్ట్రంలోని అన్ని కుల వృత్తులకూ ఆర్థిక వనరులను సమకూర్చాలన్నదే కేసీఆర్ లక్ష్యమ న్నారు. అందులో భాగంగానే రూ. 5 వేల కోట్లతో రాష్ట్ర వ్యాప్తంగా సబ్సిడీ గొర్రెలను పంపిణీ చేశారన్నారు. ఎండాకాలంలో గొర్రెలు వాతావరణాన్ని తట్టుకునేలా ఈ దాణా పంపిణీ చేస్తున్నామని చెప్పారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా టీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక విమర్శకు పదను పెట్టిందని అన్నారు. కాళేశ్వరంపై విమర్శలు మాని ఆ నీటిని ఉపయోగించాలని అన్నారు. ఏవైనా రిపేర్లు ఉంటే చేయాలని అన్నారు. అంతేగాని దానిని నిరుపయోగం చేసి నీటి సమస్యకు కారణం కారాదని అన్నారు.

# చందనోత్సవంలో పెను విషాదం

మొదటిపేజీ తరువాయి

కుటుంబీకులే. ఇంకో ఇద్దరు సన్నిహిత మిత్రులు!

**ఇలా జరిగింది...** చందనోత్సవానికి హాజరయ్యే భక్తులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా... భారీ ఏర్పాట్లే చేశారు. వేర్వేరు క్యూలైన్లు నిర్మించారు. బుధవారం తెల్లవారుజామున రెండు గంటలకు స్వామివారి నిజరూప దర్శనం ప్రారంభమైంది. అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్‌గజపతిరాజు కుటుంబ సభ్యులతో కలిసి దర్శనానికి వెళ్లారు. అంతా సాఫీగా జరుగుతున్న సమయంలో... 2.30 గంటలకు ఈదురుగాలులతో అరగంటపాటు భారీ వర్షం కురిసింది. భక్తుల కోసం ఏర్పాటు చేసిన పందిళ్లు కొన్ని కూలిపోయాయి. కరెంటు కూడా పోయింది. భక్తుల కోసం కొత్త షాపింగ్ కాంప్లెక్స్ పక్క నుంచి రూ.300 దర్శన వరుస ఏర్పాటు చేశారు. వర్షం పడితే కొండ పైనుంచి షాపింగ్ మాల్ వరకు వాన నీరు వస్తుండటంతో... ఇటీవలే అక్కడ రిటైనింగ్ వాల్ నిర్మించారు. కేంద్రప్రభుత్వ నిధులతో 'ప్రసాద్' పథకం కింద చేపట్టిన ఈ గోడ నిర్మాణం నాలుగు రోజుల క్రితమే పూర్తయింది. బలమైన పునాదులు లేకుండా, కాంక్రీట్ ఇటుకలతో నిర్మించారు. సరిగ్గా క్యూరింగ్ కూడా కాలేదు. భారీవర్షానికి కొండ పైనుంచి నీరు ప్రవహించడంతో... ఆ ఒత్తిడికి గోడ కింద మట్టి కోసుకుపోయింది. తెల్లవారుజామున 3గంటలకు గోడ ఒక్కసారిగా కుప్పకూలింది. దాన్ని ఆనుకునే ఏర్పాటు చేసిన రూ.300 దర్శనం భక్తులపైకి సిమెంట్ ఇటుకలు పిడుగుల్లా పడ్డాయి. మట్టి కూడా ముంచెత్తింది. చిమ్మ చీకటి... వర్షం... అంతలోనే భారీ శబ్దం... కేకలు, అరుపులతో క్యూలైన్లలోని భక్తులు ఆందోళనకు గురయ్యారు. సెల్‌ఫోన్ టార్చ్ వేసి చూశారు. గోడ కూలి, దాని కింద పలువురు చిక్కుకున్న విషయం గుర్తించారు. వెంటనే పెద్దగా కేకలు వేస్తూ సహాయకచర్యలు చేపట్టారు. ఈ ఘటన అధికారుల దృష్టికి వెళ్లి అంబులెన్స్‌లు వచ్చేసరికి 20 నిమిషాలు దాటింది.

# ఉగ్రవాదం అణచివేతలో సైన్యానికి పూర్తి స్వేచ్ఛ

మొదటిపేజీ తరువాయి

తెలిపారు. ఉగ్రవాదాన్ని అణిచివేయడం జాతీయ సంకల్పం అని ఆయన అన్నారు. సాయుధ దళాల సామర్థ్యంపై పూర్తి విశ్వాసం ఉందని ఆయన తెలిపారు. తీవ్రవాదం అణిచివేయడంలో, అందుకు తగిన కార్యాచరణ రూపొందించుకోవడంలో సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నామని పేర్కొన్నారు. ఎప్పుడు, ఎలా స్పందించాలో నిర్ణయం తీసుకొనే స్వేచ్ఛ పూర్తిగా సైన్యానిదే అని ఆయన స్పష్టం చేశారు. ప్రధాని అధ్యక్షతన ఈ సమావేశం దాదాపు గంటన్నరపాటు- కొనసాగింది. ఈ సమావేశంలో రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, సిడిఎస్ జనరల్ అనిల్ చౌహాన్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోబాల్ పాటు- వివిధ దళాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఉగ్రవాదాన్ని అణచివేయాలనేదే దేశ సంకల్పమని ప్రధాని మోదీ ఉద్ఘాటించారు.చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ సహా త్రివిధ దళాల అధిపతులతో ఉన్నత స్థాయి సమావేశం సందర్భంగా ప్రధాని మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. పహల్గాం ఉగ్రదాడి అనంతరం దేశంలో అంతర్గత భద్రత, సరిహద్దులో నెలకొన్న పరిస్థితులపై ప్రధాని మోదీ తన నివాసంలో కీలక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాకిస్థాన్‌ను ప్రస్తావించిన ప్రధాని మోదీ.. ఉగ్రవాదులు, వారిని పెంచి పోషిస్తున్న వారిని పాతాళంలో తొక్కేస్తామని స్పష్టం చేసినట్లు- తెలుస్తోంది. అంతేకాదు, వారి ఊహకందని రీతిలో చర్యలు ఉంటాయని చెప్పినట్లు సమాచారం. పహల్గాం ఉగ్రఘటనకు ప్రతీకార దాడులు తప్పవని ఊహాగానాలు వ్యక్తమవుతున్న వేళ ప్రధాని మోదీ మాటలు వీటికి మరింత బలాన్ని చేకూరుస్తున్నాయి. మరోవైపు భద్రతారంగ కేబినెట్ కమిటీ బుధవారం సమావేశం కానుంది. వారం రోజుల వ్యవధిలో భేటీ- కానుండటం రెండోసారి. అనంతరం మోదీ నేతృత్వంలో రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీ- సమావేశం కానుందని సమాచారం. ఇందులో సీసీఎస్‌లోని ఐదుగురు సభ్యులతో పాటు- రవాణా, ఆరోగ్య, వ్యవసాయ, రైల్వే మంత్రులు ఉన్నారు. ఇలా కీలక భేటీ-లు జరిగే ఒకరోజు ముందే త్రివిధ దళాల అధిపతులతో ప్రధాని మోదీ సమావేశం ఏర్పాటు- చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇదిలా ఉంటే, 2016లో ఉరిలో ఉగ్రదాడి తర్వాత నియంత్రణ రేఖ వెంబడి భారత సైన్యం మెరుపుదాడులు చేసింది. అనంతరం 2019లో సీఆర్పీఎఫ్ బలగాలే లక్ష్యంగా పుల్వామాలో జరిగిన దాడి అనంతరం భారత సైన్యం సర్జికల్ స్ట్రయిక్స్ చేపట్టిన సంగతి తెలిసిందే.

# సిఎస్‌గా రామకృష్ణారావు బాధ్యతలు స్వీకరణ

## అభినందనలు తెలిపిన మాజీ సిఎస్ శాంతికుమారి

హైదరాబాద్,ఏప్రిల్30

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా కె. రామకృష్ణారావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుత సిఎస్ శాంతి కుమారి పదవీవిరమణ చేయడంతో.. రామకృష్ణారావును ప్రభుత్వం నూతన సిఎస్ గా నియమించింది. రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి రామకృష్ణారావు ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. వచ్చే ఆగస్టులో ఆయన పదవీ విరమణ చేయనున్నారు. ఆయన తన సర్వీసులో నల్లగొండ జాయింట్ కలెక్టర్‌గా, గుంటూరు జిల్లా కలెక్టర్‌గా, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ డైరెక్టర్ జనరల్‌గా, 2016 నుంచి ప్రణాళిక శాఖ ముఖ్యకార్యదర్శిగా పనిచేశారు. 2021 నుంచి ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్న కుడ్లిగి రామకృష్ణారావు బుధవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ సిఎస్ శాంతికుమారితో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు. కొత్త సిఎస్‌కు ఆమె అభినందనలు తెలిపారు.

# ఎల్‌వోసి వద్ద వరుసగా పాక్ కవ్వింపులు

## ధీటుగా జవాబు ఇస్తున్న భారత్ సైన్యం

శ్రీనగర్,ఏప్రిల్30

జమ్మూకశ్మీర్‌లో పాకిస్తాన్ కవ్వింపు చర్యలు కొనసాగుతూనే ఉన్నాయి. ఎల్‌వోసీ వెంబడి పాక్ సైన్యం కాల్పులకు తెగబడుతున్నది. దీంతో అప్రమత్తమైన భారత సైన్యం పాక్‌కు ధీటుగా బదులిస్తున్నారు. ఈ నెల మంగళ-బుధ వారాల్లో నౌషేరా, సుందర్‌బానీ, అఖ్నూర్ సెక్టార్లలో నియంత్రణ రేఖ వెంబడి పాకిస్తాన్ ఆర్మీ రెచ్చగొట్టేలా కాల్పులు జరిపాయి. భారత ఆర్మీ సైనికులు వేగంగా స్పందించి ధీటు-గా బదులిచ్చిందని సైన్యం పేర్కొంది. భారత్ - పాకిస్తాన్ మధ్య జమ్మూకశ్మీర్ ప్రాంతంలోని సరిహద్దును వేరు చేసే సైనిక నియంత్రణ రేఖ లైన్ ఆఫ్ కంట్రోల్ వద్ద పాక్ వరుసగా కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించడం ఇది ఆరోసారి. ఈ నెల ఏప్రిల్ 22న పహల్గాంలో పాక్ ఉగ్రవాదులు 26మంది పర్యాటకులపై కాల్పులు జరిపి అత్యంత కిరాతకంగా చంపారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత ఎలోవోసీ వెంబడి పాక్ సైన్యం కవ్వింపు చర్యలకు పాల్పడుతూనే ఉన్నది. ఉగ్రదాడి తర్వాత పాకిస్తాన్ భయాందోళనకు గురవుతున్నారు. ప్రతిరోజూ ఆ దేశానికి చెందిన మంత్రలు భారత్‌తో పాటు- దాడుల గురించే మాట్లాడుతూ వస్తున్నారు. ఈక్రమంలో ఆ దేశ సైన్యం సైతం సరిహద్దుల వెంట నిరంతరం కాల్పులు విరమణను ఉల్లంఘిస్తూ వస్తున్నది. ఈ క్రమంలోనే వరుసగా ఆరవ రోజు కాల్పులు జరుపుతూ వచ్చింది.

# రజతోత్సవ సభకు వచ్చిన ఆదరణ తట్టుకోలేకనే కాంగ్రెస్ మంత్రులు విమర్శలు ..

## బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 30/ వైరా (అక్షరంన్యూస్)

వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరిగిన బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ సక్సెస్‌ను చూసి తట్టుకోలేని మంత్రులు పనిగట్టుకుని విమర్శలు చేస్తున్నారని వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు విమర్శించారు. వాళ్ల వ్యాఖ్యలు చూస్తుంటే దెయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లుగా ఉన్నాయని అన్నారు.
కేసీఆర్ సభపై రాష్ట్ర మంత్రులు చేసిన విమర్శలపై లకావత్ గిరిబాబు. స్పందించారు కాంగ్రెస్ పార్టీ మొదట్నుంచి తెలంగాణకు విలనే అని స్పష్టం చేశారు.

తెలంగాణ రాష్ట్రాన్ని సోనియా గాంధీ ఇచ్చిందని కాంగ్రెస్ నేతలు, మంత్రులు మాట్లాడుతున్నారని లకావత్ గిరిబాబు అన్నారు. అసలు సోనియా గాంధీ తెలంగాణ ఇవ్వడానికి అనేక కారణాలు ఉన్నాయని తెలిపారు. ఎన్ని ఉద్యమాలు, ఎన్ని త్యాగాలు, ఎంత మంది బలిదానాలు, ఎంత మంది శవాలపై నడిచి తప్పని పరిస్థితుల్లో తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిందని ప్రశ్నించారు. ఆ పరిస్థితిలో ఎవరైనా తలొగ్గి తెలంగాణ రాష్ట్రాన్ని ఇవ్వాల్సిన పరిస్థితి నెలకొందన్నారు.
ఆ పరిస్థితిని తీసుకొచ్చింది కేసీఆర్ కాదా?
అని నిలదీశారు. దీనికి కాంగ్రెస్ మంత్రులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఉద్యమాలతో సాధించుకున్న తెలంగాణను సోనియా గాంధీ జేబులో నుంచి తీసి ఇచ్చినట్టుగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తెలంగాణ రాకపోతే అసలు మీరెక్కడ, సీఎం ఎక్కడ అని ప్రశ్నించారు

వరంగల్ సభకు ప్రజలు వెల్లువెత్తి రావడానికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వంపై వచ్చిన వ్యతిరేకతే అని లకావత్ గిరిబాబు స్పష్టం చేశారు. 25 సంవత్సరాల రజతోత్సవ సభకు లక్షలాదిగా ప్రజలు తరలివడాన్ని చూసి మతి తప్పి కేసీఆర్‌పై మంత్రులు పనికట్టుకుని విమర్శలు చేస్తున్నారని విమర్శించారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అబద్ధాల పునాదులు కట్టి అధికారంలోకి వచ్చిందన్నారు. అవే అబద్ధాలపై రాష్ట్రాన్ని పాలిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సర్కార్‌ను చూస్తుంటే ఉత్త కుండకు ఊపులెక్కువ అన్న చందంగా ఉందని ఎద్దేవా చేశారు. అసలు ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలపై మంత్రులు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. ఆరు గ్యారంటీలపై ముఖ్యమంత్రి ఓ మాట, మంత్రులు ఓ మాట, పొంతన లేని సమాధానాలు చెబుతున్నారని విమర్శించారు.

బీఆర్ఎస్ పార్టీ అంటేనే తెలంగాణ రాష్ట్ర ప్రజల మనస్సుల్లో చెరగని ముద్ర వేసుకున్న పార్టీ అని లకావత్ గిరిబాబు తెలిపారు. కేసీఆర్‌కు పదవులు కొత్త కాదని.. తెలంగాణ సాధన కోసం తన పదవులను సైతం రాజీనామా చేసి రాజీలేని పోరాటం చేశారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకుంటున్నది కాంగ్రెస్ ప్రభుత్వం అని మండిపడ్డారు. ఏ మంత్రికి ఆ మంత్రి, ఏ ఎమ్మెల్యేకు ఆ ఎమ్మెల్యే టార్గెట్లు పెట్టుకొని దోచుకుంటున్నారని విమర్శించారు. మీరు మాకు నీతులు చెప్పే స్థాయిలో లేరని మండిపడ్డారు. మీ ప్రభుత్వంపై, మీపై ప్రజలకు కనీస గౌరవం లేదని అన్నారు. రానున్న రోజుల్లో



ప్రజాక్షేత్రంలో తిరగలేని పరిస్థితి కాంగ్రెస్ నాయకులకు నెలకొందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును బద్నాం చేసింద్రు అని, నీళ్లు ఇవ్వలేక ఎండబెడుతున్నారని మండిపడ్డారు. పొలాలు ఎండిపోతున్నాయని, పంటను కొనడం లేదని, ఇప్పటికే వందలాది మంది అన్నదాతలు ఆత్మహత్య చేసుకున్నారని చెప్పారు.

రాష్ట్రంలో ఏ వర్గం సంతృప్తిగా ఉన్నదో చెప్పగలరా అని కాంగ్రెస్ నాయకులను లకావత్ గిరిబాబు నిలదీశారు. కేసీఆర్ ప్రభుత్వంలో ఒక్క సర్పంచ్ అయినా రోడ్డు ఎక్కాడా అని ప్రశ్నించారు. అదే కాంగ్రెస్ ప్రభుత్వంలో చేసిన పనులకు బిల్లులు రాక రోడ్డెక్కి ధర్నా చేసే పరిస్థితి నెలకొందని దుయ్యబట్టారు. దీని గురించి మంత్రులు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. సర్పంచ్‌లు, కాంట్రాక్టర్ల బిల్లులకు కమీషన్ అడిగేది నిజం కాదా అని నిలదీశారు. మీ చేతకాని పరిపాలనను తక్కువ కాలంలోనే ప్రజలు తెలుసుకొని చీదరించుకుంటున్న పరిస్థితి నెలకొందన్నారు.

# అగ్ని ప్రమాదాలు జరగకుండా పంపు చెట్లతో పొలాలను తడుపుకోవాలి ఏవో

**ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 30(అక్షరం న్యూస్)**

ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున రైతులు కోసిన వరి కొయ్యల కు కరెంటు వైర్ల ఒకదానికొకటి గడుపుతాకి అగ్గి మిరుగులు పడి మంటలేసి అధికంగా పొలాల కొయ్య కాలు తగిలి మంటలు చెలిరేగే అవకాశం ఉన్నందున అదే విధంగా ఆ మంటల వల్ల విపరీతమైనటువంటి నష్టం జరిగే అవకాశం ఉన్నందున రైతులందరూ బావుల కాడి మోటార్ల ద్వారా కోసిన తర్వాత మడికట్టుకు నీరు పెట్టి తడిపినట్టు అయితే అగ్ని ప్రమాదం జరగకుండా అరికట్టేందుకు అవకాశం ఉన్నందున రైతులందరూ పొలాల దగ్గర ఉన్న బావుల మోటార్లను వేసి పొలాలకు నీరు పెట్టాలని వారానికి ఒకసారి నీరు పెట్టినట్టయితే ఎలాంటి అగ్ని ప్రమాదం జరిగే అవకాశం కలగదని ఇది గమనించి రైతులందరూ ఈ దిక్కున ఆలోచించి ప్రతి ఒక్కరూ తమ మోటార్ను పెట్టి పొలాలను తడుపుకోవాలని అన్నారు అధికంగా ఎండ ఉండడంవల్ల అధికగాలి వల్ల కరెంటు వైర్లు ఒకదానికి ఒకటి తగిలి అగ్గి రగిలి అనేక నష్టాలు జరిగే అవకాశం ఉన్నందున రైతులు మోటార్ల ద్వారా నీరు పెట్టాలని అన్నారు అదేవిధంగా నీరు పెట్టడం వల్ల భూమి సారవంతమై మంచి పోషక విలువలను ఇస్తుందని అదేవిధంగా అగ్ని ప్రమాదాల నుండి కాపాడుతుందని అన్నారు అగ్ని ప్రమాదాల వల్ల అనేక మోటర్లు స్టార్టర్లు పైపులు అదేవిధంగా గడ్డివాములు ఖాళీ గ్రామాలపై కూడా అచ్చే అవకాశం ఉన్నందున రైతులందరూ పొలాల వద్ద మోటర్లు పెట్టి భూమిని తడపాలని వ్యవసాయ అధికారి భాస్కర్ సూచించారు



# భగ్గుమన్న ఖమ్మం ప్రజలు ...

## పెహల్గాం ఉగ్రదాడిపై విరుచుకుపడిన బీజేపీ .. పాక్ జెండా కాలితో తొక్కి నిరసన ...

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 30 (అక్షరంన్యూస్)

జమ్ము కాశ్మీర్‌లోని పెహల్గాం ప్రాంతంలో చోటుచేసుకున్న ఉగ్రదాడిపై ఖమ్మం ప్రజలు భగ్గుమన్నారు. బుధవారం నాడు నగరంలోని వైరా రోడ్డులో ఉన్న తనిష్క్ జువెలరీ సమీపంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో విస్తృతంగా నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పాకిస్తాన్ జెండాను కాలితో తొక్కుతూ "ఉగ్రవాదాన్ని నశింపజేయాలి", "పాక్ మూర?త్వానికి చివరిరోజు దగ్గరపడింది" అంటూ నినాదాలు గుప్పించారు.
తెలంగాణ రాష్ట్ర బీజేపీ కార్యదర్శి కొల్లూ మాధవి, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు నేతృత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భద్రతా దళాలపై జరిగే దాడులను సమాజం తట్టుకోదని, భారత్‌ను దెబ్బతీసే ప్రయత్నం చేస్తే పాకిస్తాన్ మూల్యం చెల్లించాల్సిందేనని హెచ్చరించారు. "ఇది పాక్ అసమర్థ నాయకత్వానికి పరాకాష్ట. ప్రశాంతంగా ఉన్న జమ్మూ కాశ్మీర్‌లో ఉద్ధృతిని రెచ్చగొట్టే కుట్రకు ఇది నిదర్శనం. కేంద్ర ప్రభుత్వం బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తుంది. ఈ దాడికి పాల్పడిన వారిని వదిలే ప్రసక్తే లేదు" అని కొల్లూ మాధవి ఘాటుగా స్పందించారు.
ఈ నిరసన కార్యక్రమంలో గుత్తా వెంకటేశ్వరరావు, మంద సరస్వతి, వేల్పుల సుధాకర్, నీరుకొండ ఉషారాణి, నల్లగట్టు ప్రవీణ్ కుమార్, గుగులోతు నాగేశ్వరరావు, అల్లిక అంజయ్య, విజయరెడ్డి, అనిత,



దొడ్డ అరుణ, బండారు నరేష్, తోడుపునూరి రవీందర్, రవి రాథోడ్, నెల్లూరు బెనర్జీ, గడీల నరేష్, అంకతి పాపారావు, కుమిలి శ్రీనివాస్, మాధవ్, మణి, కొమ్మ మధు, దాసు, రజనీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి కొల్లు మాధవి పర్యటన...

**ఘన స్వాగతం పలికినజిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు**
**రాపర్తినగర్ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు..**
**పూర్ణకుంభంతో ఆహ్వానించిన ఆలయ అర్చకులు..**



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 30 (అక్షరంన్యూస్)

భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కొల్లు మాధవి బుధవారం ఖమ్మం జిల్లాలో పర్యటించారు. పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు మాధవికి ఘన స్వాగతం పలికారు. తొలుత బైపాస్ రోడ్డులోని రాపర్తినగర్ సమీపంలో ఉన్న ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు బిజెపీ శ్రేణులకి పూర్ణకుంభంతో ఆహ్వానం పలికారు. అనంతరం మధవి, కోటేశ్వర రావులు రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మాధవిని శాలువాతో సత్కరించి ఆంజనేయ స్వామి చిత్రపటాన్ని అందాజెశారు. అనంతరం జిల్లా పార్టీ అధ్యక్షులు కొటేశ్వర రావు ఆధ్వర్యంలో నగరంలోని హెటల్ మినార్ గ్రాండ్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల





సమావేశంలో జిల్లా రాజకీయలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు ఉగ్ర దాడిపై మాట్లాడారు. అనంతరం కృషి భవన్ కూడలిలో పాకిస్తాన్ జెండాను కాళ్లతో తొక్కుతూ ఉగ్రవాదం నశించాలి అని నినాదాలు చేస్తూ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు



# రఘునాథపల్లి మండలంలో పదవ తరగతిలో 98 శాతం ఉత్తీర్ణత

**558 మార్కులతో మండల టాపర్ గా వర్షిత్**





**జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) ఏప్రిల్ 30:**
మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన 405 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయగా, 398 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. మండల కేంద్రంలోని సెయింట్ అల్ఫాన్సెస్ పాఠశాలలో పదవ తరగతి చదివిన మండలంలోని కోడూరు గ్రామానికి చెందిన ఎస్.వర్షిత్ 600 మార్కులకు గాను 558 మార్కులు సాధించి మండల టాపర్గా నిలువగా, మండలంలోని ఖిలాషాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన ఎస్. కిరణ్మయి 547 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచింది. కాగా సెయింట్ ఆల్ఫోన్ పాఠశాల ప్రిన్సిపాల్ సుజాత మేరీ తో పాటు పాఠశాల ఉపాధ్యాయ బృందం మండలంలో టాపర్ గా నిలిచిన వర్షిత్ అభినందించారు

## కార్మికుల హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలు



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )ఏప్రిల్ 30:**
పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కులను పాలకవర్గాలు కార్పొరేట్ సంస్థల కోసం కాలరాస్తున్నాయని సిపిఎం మండల కార్యదర్శి గంగాపురం మహేందర్ అన్నారు. మండల కేంద్రంలోని ఐకేపి కొనుగోలు కేం ద్రంను సిపిఎం మండల కమిటీ బృందం సభ్యులు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా గంగాపురం మహేందర్ మాట్లాడుతూ మే డే స్ఫూర్తితో కార్మికులు 18 గంటల పని విధానం నుండి 8 గంటల పని విదానాన్ని సాధించుకున్న చరిత్ర ఎర్ర జెండాదని అన్నారు. మే డే సందర్భంగా అన్ని గ్రామాలలో సిపిఎం, సిఐటీయు జెండాలను ఆవిష్కరించాలని కార్మికులకు పిలుపునిచ్చారు. కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యంను సకాలంలో మిల్లులకు తరలించడానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కడారి యాదగిరి, ద్యావర రమేష్, వీరస్వామి, శాద వెంకటయ్య, ఉప్పలయ్య, రాజు, రాజకు మార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్సిలో కస్తూర్బా విద్యార్థుల ప్రభంజనం

ఓదెల/పెద్దపల్లి ఏప్రిల్ 30(అక్షరం న్యూస్) ఓదెల మండలంలోని కస్తూర్బా పాఠశాలలో పదవ తరగతి పరీక్షల్లో ప్రభంజనం సృష్టించారు పాఠశాలలో పదవ తరగతి పరీక్షలు రాసిన 48 మందికి 48 మంది 100% ఉత్తీర్ణత సాధించారు దీంతో ఓదెల కస్తూర్బా పాఠశాల చరిత్ర సృష్టించింది ఉన్న ఇంటర్ ఫలితాల్లో ప్రభంజనం మరియు ఇప్పుడు పదవ తరగతి పరీక్షల్లో అధికంగా ఉత్తీర్ణత సాధించడంతో పాఠశాల ఎస్ఓ ఆనందం వ్యక్తం చేసింది పదవ తరగతిలో మార్కులు సాధించిన విజేతలు జి సౌమ్యశ్రీ 600కు 526 మార్కులు... బి హర్షిత 600కు 500 23 మార్కులు. ఏ అభినయశ్రీ. 600కు 508 మార్కులు. ఎం సహర్ష, 600కు 502 మార్కులు ఈ దివ్య 600 కు 500 మార్కులు సాధించారు ఈ సందర్భంగా కస్తూర్బా పాఠశాల ఎస్ఓ.. జ్యోతి విద్యార్థులందరినీ అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేసింది ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ.. కస్తూర్బా పాఠశాలలో. మెరుగైన విద్యను బోధించడంలో ఉపాధ్యాయులు ముందున్నారని విద్యార్థులను మంచి మార్కులు సాధించేందుకు ఉపాధ్యాయులు చాలా చక్కటి విద్యను అందించడంతోటే ఇలాంటి ఫలితాలు వెలువడ్డాయని ఈ సందర్భంగా మాతోటి ఉపాధ్యాయులకు పిల్లలకు సహకరించిన తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

## బీఆర్ఎస్ పార్టీ నాయకులు గుమ్మడి వెంకటేశ్వర్లు పరామర్శించిన... రేగా కాంతారావు , లకావత్ గిరిబాబు



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 30 /వైరా (అక్షరంన్యూస్)**
జూలూరుపాడు మండలం పాపకొల్లు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుమ్మడి వెంకటేశ్వర్లు ప్రైవేట్ హాస్పిటల్ నందు కిడ్నీ ఆపరేషన్ చేయించుకొని నివాసం వద్ద విశ్రాంతి తీసుకుంటున్న గుమ్మడి వెంకటేశ్వర్లు ని పరామర్శించి, యోగక్షేమాలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీ రేగా కాంతారావు , వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో వివిధ హోదా నాయకులు మరియు తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## లగడపాటి ప్రభాకరరావు జన్మదిన రోజున...2 కుట్టు మిషన్లు వితరణ..

**ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 30 /వైరా (అక్షరంన్యూస్)**
గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు తోటకూర శ్రీకాంత్ వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో డిజెఎస్ లయన్ లగడపాటి ప్రభాకరరావు పుట్టిన రోజు సందర్భంగా వైరా కి చెందిన వేముల వెంకట లక్ష్మీ పతంగి మౌనిక కు కుట్టు మిషన్లు అందించారు. అనంతరం కేక్ కట్ చేసారు. ఈ కార్యక్రమములో పాస్ట్ డిస్టిక్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ కుట్టు మిషన్లు అందించటం ద్వారా మహిళలకు జీవనుపాది కలుగుతుంది అని తెలిపారు.ఈకార్యక్రమము లో జీఎస్టీ కోఆర్డినేటర్ ఉండ్రు శ్యామ్ బాబు జెసీ ఉండ్రు వరలక్ష్మీ గంగవరపు కిషన్ సెక్రటరీ జాలా పుల్లారావు ట్రెజరర్ వుయ్యూరు రామకృష్ణ మద్రికంటి రాంగోపాల్ చింతోజు నాగేశ్వరావు చెరుకూరి శ్రీను మచ్చా రామారావు ఏపూరి రాజారావు కె. గోపి మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# బసవేశ్వరుడిని ఆదర్శంగా తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**భద్రాద్రి కొత్తగూడెం ఏప్రిల్ 30 (అక్షరం న్యూస్)**

బసవేశ్వరుడిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. బుధవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విశ్వగురు మహాత్మ శ్రీ బసవేశ్వర 892 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ముఖ్యఅతిథిగా పాల్గొని శ్రీ బసవేశ్వర చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మూఢనమ్మకాలు బలంగా ఉన్న పూర్వపు రోజుల్లో తన బోధనల ద్వారా ప్రజలను మూఢాచారాల నుండి కాపాడారని అన్నారు. సమాజంలో కుల, వర్ణ లింగ వివక్షతకు వ్యతిరేకంగా పోరాడాలని గుర్తు చేశారు అని చెప్పారు. సమానత్వాన్ని బోధించిన అభ్యుదయ వాది మహాత్మ శ్రీ బసవేశ్వర అని కొనియాడారు. 12వ శతాబ్దపు భారతీయ రాజనీతిజ్ఞుడు, తత్వవేత్త, కవి మరియు శివ- కేంద్రీకృత భక్తి ఉద్యమాలలో సామాజిక కార్యకర్త అయినా బసవేశ్వరుడు తన కవిత్వం ద్వారా సామాజిక అవగాహన వ్యాప్తి చేశారు, దీనిని వచనాలు అని పిలుస్తారు అని తెలిపారు. మహాత్మ శ్రీ బసవేశ్వర జయంతిని ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించడం హర్షణీయమని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, బీసీ వెల్ఫేర్ అధికారి ఐ బి. ఇందిరా, జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, తూనికల కొలతలు అధికారి మనోహర్, ఉపాధి కల్పనా అధికారి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి పరీక్ష ఫలితాల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించిన..శ్రీ కృష్ణ ప్రసాద్ స్కూల్ విద్యార్థులను అభినందించిన..పోలీస్ కమిషనర్



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 30 (అక్షరంన్యూస్)**

పదో తరగతి పరీక్ష ఫలితాల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించిన శ్రీ కృష్ణ ప్రసాద్ మెమోరియల్ పోలీస్ సంక్షేమఉన్నత పాఠశాల విద్యార్థులను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు. విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో స్కూల్ చైర్ పర్సన్ నిష్టాశర్మ, స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రాజు దిక్సూచి పాత్ర పోషించారని అన్నారు. మొత్తం 54 మంది విద్యార్థులలో ఉన్న ప్రతిభను గుర్తించి, మార్గనిర్దేశనం చేయడం ఉపాధ్యాయుల బాధ్యతగా తీసుకొని ఉత్తమ ఫలితాలకు కృషి చేశారని తద్వారా వందశాతం ఉత్తీర్ణత సాధించారని కొనియాడారు.ఈ విజయాన్ని సాధించిన ప్రతి విద్యార్థి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని, నిరంతరం చదువులో కొత్త నైపుణ్యాలను అభ్యసిస్తూ, వ్యక్తిత్వ వికాసాన్ని సాధిస్తూ,సమాజానికి ఆదర్శంగా నిలవాలని అన్నారు. విద్యార్థులు తమ లక్ష్యాలను గుర్తించుకొని, వాటిని సాధించేందుకు గట్టి పట్టుదలతో ముందుకు సాగాలని అకాంక్షించారు.

# భూదాన్ భూముల కేసులో ఐపీఎస్‌లకు చుక్కెదురు




**హైదరాబాద్, ఏప్రిల్ 30:**

భూదాన్ భూముల కేసులో ఐపీఎస్ అధికారులకు హైకోర్టులో చుక్కెదురైంది. సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై స్టే ఇవ్వాలంటూ ఐపీఎస్ అధికారులు హైకోర్టులో పిటిషన్ వేశారు. ఈరోజు (బుధవారం)దీని పిటిషన్‌పై ధర్మాసనం విచారణ జరిపింది. ఈ సందర్భంగా ఐపీఎస్ అధికారులపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. అప్పీల్‌కు ఎందుకు వచ్చారని ఐపీఎస్ అధికారులను ప్రశ్నించింది. అలాగే సింగ్ బెంచ్ తీర్పుపై స్టే ఇచ్చేందుకు న్యాయస్థానం నిరాకరించింది. మళ్ళీ సింగిల్ బెంచ్‌కు వెళ్లాలని ఐపీఎస్‌లకు డివిజన్ బెంచ్ సూచించింది.ఈకేసుకు సంబంధించి సింగిల్ బెంచ్ తుది నిర్ణయం తీసుకోవాలని డివిజన్ బెంచ్ ఆదేశించింది. ఆపై ఐపీఎస్ అధికారులు దాఖలు చేసిన పిటిషన్ను హైకోర్టు ముగించింది. కాగా.. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం నాగారంలోనిసర్వే నెంబర్ 194లో ఐపీఎస్‌లు భూములు కొన్నారు. సర్వే నెంబర్‌లో 194 లో 16,20,18 గుంటలుగా భూములను ఐపీఎస్ అధికారులు కొనుగోలు చేశారు. అయితే సర్వే నెంబర్ 181, 182,194,195 భూముల నిషేధిత జాబితాలో ఉంచాలని హైకోర్టు సింగిల్ జడ్జి ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. సింగిల్ బెంచ్ ఉత్తర్వులను సవాల్ చేస్తూ ఐపీఎస్‌లు హైకోర్టులో అప్పీల్లు దాఖలు చేశారు. సింగిల్ జడ్జి ఉత్తర్వులు రద్దు చేయాలని..హైకోర్టులో ఐపీఎస్ ఐపీఎస్‌ల అప్పీల్లు వేశారు. తాము కొన్న భూములు భూదాన్‌వి కాదని,పట్టా భూములేనంటూ ఐపీఎస్, ఐపీఎస్‌ల పిటిషన్లు వేశారు.

ఐపీఎస్‌లు రవిగుప్తా, తరుణ్ జోషి, బి.కె రాహుల్ హెగ్డే, జితేందర్ కుమార్ గోయల్ భార్య రేణుగోయల్, ఐపీఎస్ జనార్దన్ కుమారుడు రాహుల్ బుసిరెడ్డి, ఐపీఎస్‌లు మహేశ్ భగవత్, సౌమ్య మిశ్ర, స్వాతి లక్రా, ఉమేష్ షరాఫ్ ఆర్య రేఖలతో పాటు వీరస్వామి గౌతం రెడ్డి అప్పీల్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరుగగా.. పిటిషనర్లుగా ఉన్న ఐపీఎస్ అధికారుల తరఫున న్యాయవాది వాదనలు వినిపించారు. అయితే సింగిల్ బెంచ్ తీర్పును రద్దు చేసేందుకు డివిజన్ బెంచ్ నిరాకరించింది. అంతే కాకుండా ఐపీఎస్ అధికారులపై ఆగ్రహం కూడా వ్యక్తం చేసింది. తిరిగి సింగ్ బెంచ్‌లో అప్పీల్లు చేసుకోవాలని ఆదేశిస్తూ విచారణను హైకోర్టు డివిజన్ బెంచ్ ముగించింది.

# డబుల్ డెక్కర్‌కు మెట్రో రెడ్‌సిగ్నల్..



**హైదరాబాద్, ఏప్రిల్ 30:**

మహారాష్ట్రలోని నాగ్‌పూర్ తరహాలో హైదరాబాద్‌లో నిర్మించాలని భావించిన డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ (రోడ్డు మార్గం, ఆపైన ఫ్లైఓవర్, ఆపైన మెట్రోకారిడార్) నిర్మాణం దాదాపు ఆగిపోయినట్లే. హైదరాబాద్ మెట్రోరైలు లిమిటెడ్ (హెచ్ఎంఆర్ఎల్) తిరకాసు పెట్టడంతో ఈ ప్రాజెక్టు పక్కకు పోయింది. మెట్రోలైన్‌ను తాము సొంతంగా నిర్మించుకుంటామని స్పష్టం చేసింది. దీంతో హెచ్ఎండీఏ ఎలివేటెడ్ కారిడార్, మెట్రో కారిడార్లను ఎవరికి వారు నిర్మించుకోనున్నారు. వేర్వేరు ప్రాజెక్టుల వల్ల ఆ మార్గంలో భూ సేకరణ, సర్వీసు రోడ్డు విస్తరణ సమస్యలతో పాటు నిర్మాణ వ్యయం భారీగా పెరగనుంది.

నాలుగు నెలల క్రితం..

నార్త్ సిటీ మెట్రో నేపథ్యంలో డబుల్ డెక్కర్ ఫ్లై ఓవర్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నాలుగు నెలల క్రితం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం విదితమే. కంటోన్మెంట్ ప్రాంతంలో ట్రాఫిక్ ఇబ్బందులు తీర్చేందుకు ఇప్పటికే నిర్ణయించిన ఎలివేటెడ్ కారిడార్లను డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్లుగా మార్చాలని సూచించడంతో ఆ మేరకు డిజైన్లను హెచ్ఎండీఏ రూపొందించింది. 18.100 కిలోమీటర్ల మేర శామీర్‌పేట మార్గంలో ఆరులైన్లలో ఎలివేటెడ్ కారిడార్ మార్గంలో 12.1 కిలోమీటర్ల మేర డబుల్ డెక్కర్, కండ్లకోయ మార్గం (5.320 కిలోమీటర్లు) ఎలివేటెడ్ కారిడార్‌లో సుమారు 4 కిలోమీటర్ల మేర డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్‌ను నిర్మించాలని నిర్ణయించారు. ఎలివేటెడ్ కారిడార్లకు రూ.3,812 కోట్ల వరకు వ్యయం కానుండగా, డబుల్ డెక్కర్ నిర్మాణానికి మరో 40శాతం వ్యయమని అంచనా వేశారు.

డబుల్ డెక్కర్ నిర్మాణ ప్రతిపాదన ఇలా..

రోడ్డు మార్గం, ఆపైన ఫ్లైఓవర్, ఆపైన మెట్రో కారిడార్ నిర్మించేలా డబుల్ డెక్కర్ ప్రతిపాదనలు రూపొందించారు. రోడ్డు (పునాది) నుంచి పిల్లర్లను మెట్రోకు కనెక్ట్ చేసేలా హెచ్ఎండీఏ డిజైన్ చేసింది. ఆరు లేన్లతో ఫ్లైఓవర్‌ను హెచ్ఎండీఏ నిర్మించనుండగా, ఫ్లైఓవర్‌పై పిల్లర్‌ను కొంత మేరకు పెంచి దానిపై మెట్రో నిర్మాణం హెచ్ఎంఆర్ఎల్ చేపట్టాలని భావించారు. అయితే హెచ్ఎంఆర్ఎల్ అధికారులు ఇటీవల డబుల్ డెక్కర్ ఫ్లై ఓవర్ నిర్మాణానికి ఆసక్తి చూపలేదు. తాము ప్రత్యేకంగా నిర్మించుకుంటామని ప్రభుత్వానికి నివేదిక అందించినట్టు తెలిసింది. దీంతో పాత డిజైన్లో ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి హెచ్ఎండీఏ అధికారులు చర్యలు చేపడుతున్నారు.

భవిష్యత్‌లో ఇబ్బందులు

డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్‌ను ఇప్పటికే మహారాష్ట్ర ప్రభుత్వం నాగ్‌పూర్‌లో 5.6 కిలోమీటర్ల మేర నిర్మించింది. ఆసియాలో అతి పొడవైనదిగా నిలిచింది. పుణెలో కూడా 1.6 కిలోమీటర్ల మేర డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ నిర్మాణానికి చర్యలు చేపట్టారు. దీనివల్ల భూసేకరణ, నిర్మాణ వ్యయం తగ్గుతాయని, స్థానికంగా ట్రాఫిక్ ఇబ్బందులు తీరుతాయని మహారాష్ట్ర సర్కార్ భావిస్తోంది. కానీ సికింద్రాబాద్ కంటోన్మెంట్ ప్రాంతంలో ఎక్కువగా ఉన్న ట్రాఫిక్ ఇబ్బందులు తీరేందుకు, మెరుగైన ప్రజారవాణా వ్యవస్థను అభివృద్ధి చేసేందుకు నిర్ణయించిన డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ నిర్మాణానికి హెచ్ఎంఆర్ఎల్ అడ్డుకట్ట వేయడం సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం ఎలివేటెడ్ కారిడార్ 60 మీటర్లతో రానుండగా, ఆ పక్కన మెట్రో పిల్లర్లు రానున్నాయి. దీనివల్ల భవిష్యత్తులో సర్వీసు రోడ్ల విస్తరణకు అడ్డంకులు ఏర్పడనున్నాయి. ప్రాజెక్టుల వ్యయం రెండింతలకు పైగా పెరగనుంది.


# ఆపరేషన్ కగార్‌పై మంత్రి సీతక్క రియాక్షన్

వరంగల్, ఏప్రిల్ 29: మావోయిస్టు పార్టీలను సమూలంగా అంతమొందించడమే లక్ష్యంగా కొనసాగుతున్న ఆపరేషన్ కగార్‌పై (%ూజూవతీ్‌ఱశీఅ ఖుఱతీ%) మంత్రి సీతక్క (%ఙఱవతీవతీ ూవఱ్‌ష్ణుుఱ%) స్పందించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. ఆదివాసీల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఆపరేషన్ కగార్‌ను తక్షణం నిలిపివేయాలని డిమాండ్ చేశారు. శాంతియుత వాతావరణం నెలకొల్పడమే ప్రభుత్వాల లక్ష్యంగా ఉండాలన్నారు. తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో శాంతియుత వాతావరణం నెలకొనాలని అన్నారు. మధ్యభారతంలోని ఆదివాసి ప్రాంతాలు రాజ్యాంగంలోని షెడ్యూల్ 5 పరిధిలోకి వస్తాయని తెలిపారు. అక్కడ ఆదివాసీలకు ప్రత్యేక హక్కులుంటాయన్నారు. ఆదివాసి ప్రాంతాల్లో ప్రత్యేక పరిపాలన విధానాలు ఉంటాయని చెప్పుకొచ్చారు.



అందుకే ప్రభుత్వాలు రాజ్యాంగబద్ధంగా వ్యవహరించి వారి శాంతియుత జీవన విధానానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని అన్నారు. ప్రభుత్వాలు రాజ్యాంగానికి లోబడే వ్యవహరించాలని సూచించారు. బల ప్రయోగంతో కాకుండా, చర్చల ద్వారా సమస్య పరిష్కారం జరిగేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించాలని ఆదివాసి బిడ్డగా కోరుకుంటున్నానని తెలిపారు. ఆదివాసీల హక్కులను ఎవరూ కాలరాయవద్దన్నారు. ఆ జాతి బిడ్డగా ఆదివాసులకు అండగా నిలుస్తానని స్పష్టం చేశారు. ఆపరేషన్ కగార్‌తో ఆదివాసీలు తీవ్ర భయాందోళనతో ఉన్నారన్నారు. మావోయిస్టుల శాంతి చర్చల ప్రతిపాదనకు కేంద్రం సానుకూలంగా స్పందించాలని కోరారు. రెండు వైపుల ప్రాణ నష్ట నివారణకు శాంతి చర్చలు మార్గం చూపుతాయని అన్నారు. కాగా.. మంత్రి సీతక్కను పీస్ కమిటీ బృందం కలిసింది.కాగా.. తెలంగాణ - ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని కర్రెగుట్టలపై ఏనిమిదవ రోజు భద్రతా బలగాల కుంబింగ్ కొనసాగుతోంది. హెలికాప్టర్ ద్వారా కర్రెగుట్టలపైకి భారీగా బలగాలు చేరుకుంటున్నాయి. కర్రెగుట్టలపై తాత్కాలిక బేస్ క్యాంపు ఏర్పాటు చేస్తున్నట్లు సమాచారం. బేస్ క్యాంప్ కోసమే బలగాలు, ఆయుధ సామాగ్రిని హెలికాప్టర్ ద్వారా భద్రతా బలగాలు తరలిస్తున్నాయి. ఆపరేషన్ కర్రెగుట్టలపై కేంద్రం ప్రభుత్వం వెనక్కి తగ్గడం లేదు. ఛత్తీస్‌గఢ్, కేంద్ర ప్రభుత్వాల సమన్వయంతో కేంద్ర బలగాలు, ఛత్తీస్‌గఢ్ బలగాలు గత వారం రోజులుగా కూంబింగ్ కొనసాగుతోంది. ఆపరేషన్ కర్రెగుట్టలు నిలిపివేయాలని ఓ వైపు ప్రజాసంఘాలు, పౌరహక్కుల నేతలు డిమాండ్ చేస్తున్నప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోని పరిస్థితి. అటు మావోయిస్టులు కూడా ఇప్పటికే మూడు నాలుగు సార్లు లేఖలు రాసినప్పటికీ కేంద్రం మాత్రం వెనక్కి తగ్గడం లేదు. అంతేకాకుండా కర్రెగుట్టలపై బేస్ క్యాంప్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈరోజు ఒక్కరోజే వెంకటాపురం సీఆర్పీఎఫ్ క్యాంపు నుంచి కర్రెగుట్టలపైకి రెండు హెలికాప్టర్లు నాలుగు సార్లు అక్కడకు వెళ్లి బలగాలు, మందుగుండు సామాగ్రిని తరలించాయి. ఇటీవల వడదెబ్బ కారణంగా 40 మంది జవాన్లు వెనక్కి వచ్చినప్పటికీ రెట్టింపు సంఖ్యలో బలగాలను చేరవేస్తూ కూంబింగ్ ఆపరేషన్ కొనసాగిస్తున్నారు.

# రూ.500 నోటు రద్దు?



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 30**

దేశంలోని 75 శాతం %ూువీ%లలో సెప్టెంబర్ 2025 నాటికి 100, 200 రూపాయల నోట్లను అవ్లోడ్ చేయాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దేశంలోని బ్యాంకులను ఆదేశించింది. %=ీ×% చేసిన ఈ సూచన తర్వాత, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ.500 నోట్లపై ఆధారపడటాన్ని తగ్గించాలని కోరుకుంటుందని నిపుణులు భావిస్తున్నారు. దీంతో రూ.500 రూపాయల నోటును కూడా రద్దు చేస్తారనే ఊహాగానాలు బలంగా వినిపిస్తున్నాయి. మరి ఈ అంశంపై నిపుణులు ఏమంటున్నారో ఇప్పుడు చూద్దాం..బ్యాంకింగ్ నిపుణుడు, వాయిస్ ఆఫ్ బ్యాంకింగ్ వ్యవస్థాపకుడు అశ్వని రాణా ప్రకారం.. దేశంలోని ఏటీఎంలద్వారా ఉపసంహరించుకునే నగదులో రూ.100, రూ.200 నోట్లపై ఆధారపడటాన్ని పెంచాలని ఆర్‌బిఐ కోరుకుంటోంది. అలాగే, నగదు కోసం రూ.500 నోట్లపై ఆధారపడటాన్ని తగ్గించాలని అనుకుంటోంది.

పెద్ద నోట్లపై ఆధారపడటాన్ని తగ్గించడానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇప్పటికే రూ.2000 నోట్లను చెలామణి నుండి తొలగించింది. రూ.2000 నోటును చెలామణి నుండి తొలగించినట్లే, రూ.500 నోటును కూడా చెలామణి నుండి తొలగించబోతున్నారా? అంటే దీనికి రిజర్వ్ బ్యాంక్ మాత్రమే సమాధానం చెప్పగలదు. కానీ సూచనలు ఇలా ఉన్నాయి. అది ఇప్పుడే జరుగుతున్నట్లు లేదా జరగకపోవచ్చు కానీ రాబోయే సంవత్సరంలో జరిగితే అది పెద్ద విషయం కాదని రానా అంటున్నారు.

ఇండియాలో డిజిటల్ లావాదేవీలు వేగంగా పెరిగాయని, డిజిటల్ కరెన్సీ ఈ-రూపాయిని ప్రవేశపెట్టడానికి ఆర్‌బిఐ సన్నాహాలు చేస్తోందని రాణా అన్నారు. అటువంటి పరిస్థితిలో రిజర్వ్ బ్యాంక్ కూడా కరెన్సీ ముద్రణ ఖర్చును తగ్గించాలని కోరుకుంటుంది. నిజానికి, ప్రభుత్వం నోట్ల ముద్రణకు భారీ మొత్తంలో డబ్బు ఖర్చు చేయాల్సి ఉంటుంది. అందువల్ల, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చిన్న నోట్లను %ూువీ%లలో ఎక్కువ చెలామణిలోకి తీసుకురావాలని కోరుకుంటోంది. రూ.2000 నోటు లానే రూ.500 నోటు సరఫరాను క్రమంగా ఆర్బీఐ తగ్గించాలని భావిస్తున్నట్లు నిపుణులు అభిప్రాయపడ్డారు. అందుకే దేశంలో చిన్న నోట్ల చెలామణిని పెంచవచ్చు. రాణా ప్రకారం.. రూ.500 నోట్లను నిల్వ చేసుకునే వ్యక్తులు జాగ్రత్తగా ఉండాలి అని అన్నారు.

# పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు..



న్యూఢిల్లీ, ఏప్రిల్ 30: పహల్గాంలో ఉగ్ర దాడి నేపథ్యంలో పార్లమెంట్ ప్రత్యేక కమిటీ సమావేశాలు నిర్వహించాలని కేబినెట్ కమిటీ ఆన్ పొలిటికల్ అఫైర్స్ సమావేశంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బుధవారం న్యూఢిల్లీలో ప్రధాని మోదీ అధ్యక్షతన ఈ కమిటీ సమావేశమైంది. మరోవైపు 2019లో పుల్వామా దాడి అనంతరం ఈ కమిటీ సమావేశమైంది.

ఈ సందర్భంగా గతంలో పాకిస్థాన్‌కు ఇచ్చిన అత్యంత అనుకూల దేశ హోదాను వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. అలాగే బాలాకోట్‌లో ఉగ్రవాద మూకల స్థావరాలపై దాడి చేయాలని సైతం నిర్ణయం తీసుకొంది. దాదాపు ఆరేళ్ల తర్వాత మళ్లీ ఈ కేబినెట్ కమిటీ ఆన్ పొలిటికల్ అఫైర్స్ సమావేశం అయింది.ఈ సమావేశానికి ముందు భద్రత వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశమైంది. ఈ సమావేశంలో పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా పలు కీలక నిర్ణయాలు తీసుకోనే అవకాశముందని తెలుస్తోంది. ఏప్రిల్ 22వ తేదీ ఈ ఉగ్రదాడి జరిగిన అనంతరం రెండోసారి ఈ కమిటీ సమావేశమైంది.. పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా కీలక నిర్ణయాలు తీసుకున్న సంగతి తెలిసిందే.

పాక్‌తో జరిగిన సింధూ జలాల ఒప్పందాన్ని రద్దు చేసింది. భారత్‌లో పర్యటిస్తున్న పాకిస్థానీలు వెంటనే దేశం విడిచి వెళ్లాలని ఆదేశించింది. అలాగే న్యూఢిల్లీలోని పాక్ రాయబారిని సైతం స్వదేశానికి వెళ్లాలంటూ సూచించింది. అందుకు వారికి గడువును సైతం విధించింది. అయితే తాజాగా జరుగుతోన్న ఈ సమావేశంలో ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తోన్న పాకిస్థాన్‌ను అన్ని వైపుల నుంచి కట్టడి చేయడం ద్వారా ఏకాకిని చేసేందుకు ఎన్ని ప్రయత్నాలు ఉన్నాయో వాటన్నింటిని అమలు చేయాలనే తలంపుతో మోదీ ప్రభుత్వం ఉన్నట్లు ఓ చర్చ అయితే సాగినట్లు తెలుస్తోంది. భారత సైన్యానికి ప్రధాని మోదీ ఇప్పటికే పూర్తి స్వేచ్ఛను ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ రెండు సమావేశాల అనంతరం ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ భేటీ జరగనుంది. ఈ సమావేశం సైతం ప్రధాని మోదీ అధ్యక్షతన జరగనుంది. ఇప్పటికే జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ సైతం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి.. ఈ ఉగ్రదాడిని ఖండించింది. అంతేకాకుండా.. తమ రాష్ట్రానికి వచ్చిన అతిథులను క్షేమంగా తిరిగి పంపడంలో తాను విఫలమయ్యానంటూ సీఎం ఒమర్ అబ్దుల్లా ఆవేదన వ్యక్తం చేసిన విషయం విదితమే. బాధిత కుటుంబాలకు క్షమాపణలు చెప్పడానికి తనకు మాటలు రావడం లేదని ఆయన పేర్కొన్నారు. అదే విధంగా ఈ ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు ఏర్పాటు చేయాలని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకొన్నారు.

# ఎస్ఎస్సి ఫలితాల్లో విశ్వ భారతిదే అగ్రస్థానం

### ఎస్ఎస్సి ఫలితాలను విశ్వ భారతి విద్యాసంస్థల విజయదుందుభి ,విశ్వభారతి అధినేత బంధారపు యాదగిరి గౌడ్







**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్టీపీసీ రామగుండం లోని విశ్వభారతి, నవోదయ , సెయింట్ జోసెఫ్ పాఠశాలల విద్యార్థులు ఈ సంవత్సరం రాసిన ఎస్ఎస్సి పరీక్షల్లో అగ్రస్థానంలో నిలిచారు. ఎం జశ్వంత్ 582 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో అగ్రస్థానంలో నిలిచారు. ఇంకా 564 వి చరణ్ 559 ఈ రాజుకుమార్,%౦% కావ్యా 558, సహిష్ట 557,ఎల్ వర్ధన్ 556, బి నాగధీరాజ్ 552 , ఎం బాలకృష్ణ రెడ్డి 527 మార్కులు సాధించారు. మొత్తం మీద పాఠశాల విద్యార్థులు 38 మంది విద్యార్థులు 500 పైన మార్కులు సాధించి ఈ ప్రాంతంలో మొదటి స్థానాన్ని ఆక్రమించారు. మొదటనుంచి ఒక ప్రణాళికాబద్ధంగా అందరు టీచర్స్ టీం వర్క్ గా కృషి చేయడం వల్ల పేరెంట్స్ అందరు సహకరించడం వల్ల ఈ అద్భుత ఫలితాలు సాధించామని పాఠశాలల చైర్మన్ బంధారపు యాదగిరి గౌడ్ తెలిపారు. మూడు పాఠశాలల్లో 100% రిజల్ట్స్ సాధించడం గర్వంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఈ రోజు సాయంత్రం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులను తల్లిదండ్రులను పాఠశాల ఉపాధ్యాయులను చైర్మన్ యాదగిరి గౌడ్ ,హెడ్మాస్టర్ తిరుపతి గౌడ్ ,ప్రిన్సిపల్ ప్రవీణ్ కుమార్ అభినందించారు.

## పదవ తరగతి ఫలితాల్లో సత్తాచాటిన కృష్ణవేణి( మాంటిస్సోరి ) హైస్కూల్ విద్యార్థులు..






**హుస్నాబాద్ /సిద్దిపేట ఏప్రిల్ 30(అక్షరం న్యూస్ )**

కృష్ణవేణి టాలెంట్ హై స్కూల్ విద్యార్థులు మరోసారి అద్వితీయ ప్రతిభను కనబరిచారు.బుధవారం వెలువ డించిన పదవ తరగతి నేటి ఫలితాల్లో పి. వైష్ణవి 579/600 మార్కులతో హుస్నాబాద్ పట్టణ ప్రథమ స్థానాన్ని పొందింది. వరుసగా మా విద్యార్థులు ఎం. శివ శంకర్ 565/600 వి. హిమ కీర్తన 552/600 జి. లక్ష్మీ సౌదామిని 535/600 బి. అఖిల్ తేజ్ 534/600 అత్యుత్తమ మార్కులు సాధించారు.అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపల్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# నిరుపేదలకు అండగా సమతా ఫౌండేషన్



**అనారోగ్య బాధితునికి 11 వేల రూపాయలు ఆర్థిక సహాయం**

జ్యోతి నగర్ ఎన్టిపిసి, ఏప్రిల్ 30: నిరుపేదల కు సమత ఫౌండేషన్ అండగా నిలుస్తోంది. పెద్దపల్లి జిల్లా రామగుండం కార్పొరేషన్ మూడో డివిజన్ న్యూ పోరట్పల్లికి చెందిన ఆత్రం ఆంజనేయులు (28) గత రెండు నెలలుగా ఊపిరితిత్తుల సమస్యతో బాధపడుతున్నాడు. నిరుపేద కుటుంబం కావడంతో హాస్పటల్ తీసుకెళ్లేందుకు డబ్బులు లేక ఇంటి వద్దనే ఉన్నారు. భార్య నిండు గర్భిణి అనారోగ్యంతో బాధపడుతూ భర్త ప్రాణాలు కాపాడుకునేందుకు దాతలు సహాయం కోరింది. సోయం జనార్దన్ ద్వారా విషయం తెలుసుకున్న సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు సమతా ఫౌండేషన్ నిర్వాహకులు మార్షల్ దుర్గం ప్రమీల నగేష్ లు తమ ఎన్టిపిసి కమిటీ సభ్యులతో కలిసి ఆంజనేయులు ను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు ఆంజనేయులు అనారోగ్యానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. అధైర్యపడవద్దని సమతా ఫౌండేషన్ ద్వారా అండగా ఉంటామని భరోసా నింపుతూ దాతల సహకారంతో సేకరించిన 11 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అడగ్గానే మానవత్వంతో స్పందించి సహాయం అందించిన ప్రతి దాతకి హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు. ఇంకా మానవతావాదులు ముందుకు వచ్చి ఆంజనేయులు ఆరోగ్య ఖర్చులకు సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమతా ఫౌండేషన్ సభ్యులు దుర్గం నరసయ్య, ముడిమడుగుల సురేష్, చందనగిరి శివప్రసాద్, జిమ్మిడి శాంతి కుమార్, బాధితుడి కుటుంబ సభ్యులు ఉన్నారు.

# 10వ తరగతి ఫలితాల్లో "ట్రినిటీ" ప్రభంజనం




### స్టేట్ 5వ ర్యాంక్ సాధించిన విద్యార్థి ఉత్తర తెలంగాణలో ట్రినిటీ విద్యాసంస్థల విజయకేతనం ట్రినిటీ విద్యాసంస్థల అధినేత దాసరి మనోహర్ రెడ్డి విద్యార్థులు, ఉపాధ్యాయులను అభినందించిన దాసరి




**పెద్దపల్లి ప్రతినిధి ఏప్రిల్ 30 అక్షరం న్యూస్**

పదో తరగతి వార్షిక ఫలితాలను పెద్దపల్లికి చెందిన ట్రినిటీ విద్యాసంస్థల లో చదివిన విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారు. కార్తీక్ అనే విద్యార్థి 592 మార్కులకు రాష్ట్రంలో 5వ స్థానంలో నిలువగా మరో విద్యార్థిని శివ సాయి హర్షిత 591 మార్కులు సాధించింది. 580,570, 560, 550 ఆ పైన సాధించిన విద్యార్థులు చాలామంది ఉండటం గమనార్హం పెద్దపల్లిలోని ట్రినిటీ ఉన్నత పాఠశాలలో బుధవారం సాయంత్రం ఏర్పాటు చసిన కార్యక్రమంలో అత్యధిక మార్కుల సాధించిన విద్యార్థులను ట్రినిటీ విద్యా సంస్థల అధినేత దాసరి మనోహర్ రెడ్డి అభినందించారు. అలాగే వారికి పూర్తిస్థాయిలో సహకరించిన తల్లిదండ్రులు ఉపాధ్యాయులను ఆయన ప్రశంసల జల్లులు కురిపించారు. ఉత్తర తెలంగాణలో ట్రినిటీ విద్యాసంస్థల్లో చదువుకున్న విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి ఈ ప్రాంతానికి తమ సంస్థకు ప్రత్యేక గుర్తింపు తెచ్చారని ఆయన కొనియాడారు.

పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ట్రినిటీ విద్య సంస్థలు స్థాపించిన నాటి నుండి మాపై ట్రినిటీ కళాశాల పై ఇంత నమ్మకం ఉంచి విద్యార్థులను మా వద్దకు పంపించినందుకు తల్లి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కాలనీలలో అంతర్గత రోడ్ల నిర్మాణం ప్రారంభించిన ఎమ్మెల్యే

**జ్యోతి నగర్ ఎన్టిపిసి పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



రామగుండం ఏరియా-1 అద్వర్యంలో సింగరేణి సంస్థ ద్వారా చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమంలో భాగముగా బుధవారం రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ముఖ్య అతిథిగా హాజరయి జవహర్ లాల్ నెహ్రు క్రీడా ప్రాంగణం ముందర గల బిటి రోడ్స్ పనులను కొబ్బరి కాయ కొట్టి పనులను ప్రారంభించారు.

ఈ సందర్భంగా రామగుండం శాసనసభ్యులు గౌరవ శ్రీ మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ రామగుండం ఏరియా-1 ద్వారా సుమారు 5 కోట్ల రూపాయలతో 23 కిలో మీటర్ల మేరా గోదావరిఖని అన్ని కాలనిలలో బిటి రోడ్స్ చేపట్టుచున్నట్లు తెలిపారు. దీనివలన గోదావరిఖని రూపురేఖలు పూర్తిగా మారిపోతాయని తెలిపారు. గతంలో 40 సంవత్సరముల క్రితం రోడ్స్ చెడిపోయి చాల అధ్వానంగా మారినవని ఆలాగే స్టేడియం కుడా ప్రత్యేక చొరవతో ఆధునికరించి అన్ని హంగులు కల్పించాలని తెలిపారు. అదే విధంగా అభివృద్ధి పదంలో దృష్టి సారిస్తూ నూతన ఒరవడికి శ్రీకారం చుడుతూ సింగరేణి ద్వారా మరిన్ని పనులను త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆర్జీ.1 ఏరియా జనరల్ మేనేజర్ డి. లలిత్ కుమార్ , డిజియం పర్సనల్ కిరణ్ బాబు, సివిల్ యస్.ఇ వర ప్రసాద్, సివిల్ ఇఇ వసంత్ కుమార్, నాయకులు నాయకులు, బొంతల రాజేష్, పెద్దెల్లి తేజశ్వని ప్రకాష్, పొలసాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులను

# ఘనంగా సత్కరించిన పోలీస్ కమీషనర్

**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో సుధీర్ఘకాలంగా విధులు నిర్వహించి నేడు ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గారు బుధవారం రోజున ఘనంగా సత్కరించారు. పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఏర్పాటు చేసిన కార్యక్రమములో పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులు ఇన్స్పెక్టర్ డి. కమలాకర్, ఏఆర్ఎస్ఐ ఎం. నర్సయ్య, సీనియర్ అసిస్టెంట్ ఎస్ సుందర్ రావు లను పోలీస్ కమిషనర్ పూలమాలలతో ఘనంగా సత్కరించడంతో పాటు, వారికి జ్ఞాపికలను అందజేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ....

తమ కుటుంబ క్షేమం కన్నా సమాజం కోసం నిరంతరం విధులు నిర్వహించేది పోలీసులు మాత్రమేనని, ప్రస్తుతం ఉద్యోగవిరమణ చేస్తున్న పోలీస్ అధికారులు వారి విధి నిర్వహణ సమయంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కోవడంతో పాటు, కొన్ని సమయాల్లో శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విధులు నిర్వహించి వీరు రేపటి తరం పోలీసులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తారని ఉద్యోగవిరమణ చేసిన పోలీసు అధికారులు తమ ఆరోగ్యం కోసం నిరంతరం యోగ లేదా వ్యాయామాన్ని కొనసాగించడంతో పాటు, వారి కుటుంబ సభ్యులతో సమయాన్ని కేటాయించాలని సుఖ సంతోషాలతో, ఆనందంగా జీవితం గడపాలని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ కార్యక్రమములో మంచిర్యాల డీసీపీ భాస్కర్ ఐపిఎస్., పెద్దపల్లి డీసీపీ కర్ణాకర్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, ఏఓ శ్రీనివాస్, రామగుండం పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్ల కుంట పోచలింగం తో పాటు పదవీవిరమణ పొందిన పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు వారి బంధుమిత్రులు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# యాసంగి పంట కొనుగోలు వేగవంతం చేయాలి

- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి
- అత్యవసర పరిస్థితుల్లో గోదాములకు ధాన్యం తరలించాలి
- ధాన్యం కొనుగోలు పై జిల్లా కలెక్టర్ లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలి
- తాలు,తరుగు పేరిట ఎటువంటి కోతలు పెట్టవద్దు
- ప్రభుత్వ పరిధిలో అత్యధికంగా రైస్ మిల్లులు మిల్లింగ్ చేసేలా చర్యలు
- ధాన్యం కొనుగోలు పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ 30 అక్షరం న్యూస్**

యాసంగి పంట కొనుగోలు వేగవంతం చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.బుధవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ,పౌరసరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్ లతో కలిసి ధాన్యం కొనుగోలు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసిలి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్రంలో యాసంగి పంట 2024-25 సంవత్సరంలో 54 లక్షల 89 వేల ఎకరాలలో సాగు జరిగిందని, కోటి 37 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుందని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా దాదాపు 70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉంటుందని అన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 2.55 లక్షల రైతుల నుంచి 19 లక్షల 60 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, వీరికి 2 వేల 289 కోట్లు మద్దతు ధర కింద చెల్లించామని, యాసంగి పంట కింద ఇప్పటి వరకు కొనుగోలు చేసిన 8 .8 లక్షల మెట్రిక్ టన్నుల సన్న రకం ధాన్యానికి బోనస్ చెల్లించడం జరుగుతుందని అన్నారు. మే నెలలో కొనుగోలు కేంద్రాలకు అధికంగా ధాన్యం రానున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అకాల వర్షాలు కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు. రానున్న 15 నుంచి 20 రోజుల పాటు సజావుగా ధాన్యం కొనుగోలు చేయడం ప్రభుత్వ అత్యంత ప్రాధాన్యత అంశమని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఎటువంటి లోటుపాట్లు ఉండటానికి వీలులేదని అన్నారు. ధాన్యం కొనుగోలు అంశంలో రైతులు ధర్నా చేయాల్సిన పరిస్థితి ఎక్కడ రావద్దని మంత్రి అధికారులను ఆదేశించారు. రైస్ మిల్లులకు కేటాయించే ధాన్యం విలువలో 35% మాత్రమే మనం బ్యాంక్ గ్యారెంటీ అడిగామని, ఏ అంశంలో మినహాయింపులు ఇవ్వడం కుదరదని మంత్రి పేర్కొన్నారు. రైస్ మిల్లర్లతో కలెక్టర్, ఉన్నతాధికారులు చర్చించాలని, జిల్లాలలో అవసరమైతే గోదాములకు కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 10 లక్షల మెట్రిక్ టన్నుల ఇంటర్మీడియట్ గోదాముల




కేటాయింపు జిల్లాల వారీగా అవసరం బట్టి మంజూరు చేయాలని మంత్రి పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులకు సూచించారు. ప్రభుత్వానికి ఆర్థికంగా ఇబ్బంది ఉన్నప్పటికీ రైతులకు సమస్య రాకుండా చూసుకోవాలని అన్నారు. రైతుల దగ్గర నుంచి మద్దతు ధర పై ధాన్యం కొనుగోలు చేయడం ప్రాధాన్యతగా అత్యవసర పరిస్థితుల్లో డిఫాల్ట్ రైస్ మిల్లర్లకు దానం కేటాయింపు చేయడానికి అనుమతులు కూడా కలెక్టర్లకు జారీ చేస్తున్నామని తెలిపారు. హార్వెస్టర్ల తో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి పంట కోతల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించాలని అన్నారు.

ధాన్యం కొనుగోలుపై వివిధ రాజకీయ పక్షాలు పత్రికలు, సామాజిక మాధ్యమాల ద్వారా చేస్తున్న దుష్ప్రచారాన్ని అధికారులు తిప్పి కొట్టాలని, ఎక్కడైనా నిజంగానే ఇబ్బందులు ఉంటే వాటిని సత్వరమే పరిష్కరించాలని మంత్రి సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న లిపౌరసరఫరాల శాఖ కమిషనర్ డిఎస్ చౌహన్ మాట్లాడుతూ,లి జిల్లాలో ఉన్న రైస్ మిల్లర్లు నిబంధనలు ప్రకారం నడుచుకునేలా కలెక్టర్ అదనపు కలెక్టర్లు పకడ్బందీగా పర్యవేక్షించాలని, అత్యధికంగా రైస్ మిల్లులు ప్రభుత్వ పరిధిలోనే ధాన్యం ప్రాధాన్యతతో బిల్డింగ్ చేసేలా చూడాలని అన్నారు. ధాన్యం రవాణాకు వాహనాల ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని, రైస్ మిల్లుల వద్ద ధాన్యం బస్తాల అన్ లోడింగ్ ఆలస్యం కాకుండా చూడాలని, హమాలీల కొరత ఉండకుండా జాగ్రత్త పడాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్దకు పెద్ద ఎత్తున ధాన్యం వస్తున్నప్పటికీ వేగవంతంగా కొనుగోలు చేయడంలో కొంత ఆలస్యం జరుగుతుందని, వీటిని సంపూర్ణంగా నివారించాలని అన్నారు.ధాన్యం కొనుగోలు అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేకంగా మానిటర్ చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లు తాలు, తరుగు పేరు మీద ఎటువంటి కోతలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద గన్ని బ్యాగులు ఉండాలని రైతులకు నేరుగా ఇవ్వవద్దని, మనం కొనుగోలు చేసిన ధాన్యం నింపేందుకు మాత్రమే వినియోగించాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా మేనేజర్ శ్రీకాంత్, డీఎస్ఓ రాజేందర్, డి. ఆర్డి. ఓ కాలిందిని, సంబంధిత అధికారులు, సంబంధిత అధికారు లు, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి జిల్లాలో 96.89 శాతం విద్యార్థుల ఉత్తీర్ణత

**పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్- 30 అక్షరం న్యూస్‌బీ**

బుధవారం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో పెద్దపెల్లి జిల్లాకు చెందిన 96.89 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని జిల్లా విద్యాశాఖ అధికారి డి మాధవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.10వ తరగతి లో మొత్తం 7 వేల 387 మంది విద్యార్థులు పెద్దపల్లి జిల్లాలో హాజరు కాగా 7 వేల 157 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని, 108 పాఠశాలల్లో 100 శాతం పాస్ పర్సంటేజ్ నమోదయిందని జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## భూ భారతి చట్టం - 2025 అవగాహన సదస్సు

### భూమి ఉన్న ప్రతి రైతు కు భూ భద్రత -పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ




**శేరిలింగంపల్లి ఏప్రిల్ 30 అక్షరం ప్రతినిధి**

శేరిలింగంపల్లి వెస్ట్ జోన్ జిహెచ్ఎంసీ జోనల్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో జరిగిన భూ భారతి చట్టం - 2025 అవగాహన సదస్సు కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఆర్డీఓ వెంకట్ రెడ్డి శేరిలింగంపల్లి తహసీల్దార్ వెంకారెడ్డి రెవెన్యూ సిబ్బంది కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, హమీద్ పటేల్, దొడ్ల వెంకటేష్ గౌడ్, జగదీశ్వర్ గౌడ్, నార్నే శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా మాట్లాడుతూ భూ భారతి - కొత్త ఆర్ ఓ ఆర్ చట్టమని అందులో భాగంగా భూమి హక్కులు భద్రం భూ సమస్యల సత్వర పరిష్కారం రైతుల మేలు కోసం ప్రజా పాలనలో చారిత్రక మార్పు అని పేర్కొన్నారు. భూ భారతి చట్టం రైతుల చుట్టమని అన్నారు. రైతుల మేలు కోసం ప్రజా పాలనలో చారిత్రక మార్పు కోసం ప్రభుత్వం అడుగులు వేస్తుందని, హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం ఉంటుందని, ప్రభుత్వం భూధార్ కార్డుల జారీ చేస్తుందని, రైతులకు ఉచిత న్యాయ సహాయం చేసే విధంగా వెసులుబాటు కల్పిస్తుందని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన భూ భారతి నూతన ఆర్ ఓ ఆర్ చట్టం 2025 లో పొందుపరిచిన అంశాలు రైతుల సమస్యల పరిష్కారానికి ఎంతో మేలు చేస్థాయి అని, భూమి అనేది ఒక రైతు జీవితానికి చాలా పెద్ద ఆధారమని, ముఖ్యంగా భూ భారతి చట్టంలోఅప్పీలు వ్యవస్థ చాలా కీలకమైనది అని, రైతు కు ఒక వేళ అన్యాయం జరిగితే అప్పీల్ చేసుకోవడం ద్వారా న్యాయాన్ని పొందవచ్చు అని, ఆర్డీఓ, జిల్లా కలెక్టర్ ,సి సి ఎల్ ఏ స్థాయిలో అప్పీల్ చేసుకోవచ్చు అని, భూమి హక్కులను రక్షించడమే ప్రభుత్వ ప్రధాన కర్తవ్యమని తెలంగాణ భూభారతి చట్టం ద్వార భూమి రిజిస్ట్రేషన్ రికార్డుల నిర్వహణను పూర్తిగా పారదర్శకంగా రాష్ట్ర ప్రజల ప్రయోజనానికి అనుగుణంగా తీర్చిదిద్దామన్నారు ఇకపై భూవివాదాలకు స్థానం లేకుండా భద్రమైన భూమి హక్కులు అందరికీ కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది ఆర్ఐ చంద్రారెడ్డి, ఆర్ఐ శ్రీనివాస్, అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మే 8 లోపు ఆడిట్ నిర్వహణకు దరఖాస్తులు సమర్పించాలి

... స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ



**పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ -30 అక్షరం న్యూస్**

జిల్లాలోని మున్సిపల్ రికార్డుల ఆడిట్ నిర్వహణకు ఆసక్తి గల ఆడిటర్లు మే 8 లోపు దరఖాస్తులు సమర్పించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో ఉన్న రామగుండం నగరపాలక సంస్థతో పాటు పెద్దపల్లి ,సుల్తానాబాద్, మంథని మున్సిపాలిటీ లలోని ఏరియా లెవెల్ ఫెడరేషన్, టౌన్ లెవెల్ ఫెడరేషన్ కు సంబంధించిన రికార్డులను ఆడిట్ చేయడానికి ఆసక్తి అర్హత అనుభవం కలిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ఆడిటర్లు పూర్తి వివరాలతో పాటు తగిన ధ్రువీకరణ పత్రాలను జతచేస్తూ దరఖాస్తు సమర్పించాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ఆడిట్ నిర్వహణకు ఆసక్తి అర్హత కలిగిన ఆడిటర్లు తమ దరఖాస్తులను పథక సంచాలకులు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ వారి కార్యాలయంలో మే 08 లోపు సమర్పించాలని, ఇతర వివరాలకు చరవాణి నెంబర్ 6304894940 నందు సంప్రదించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్

### బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్

**శేరిలింగంపల్లి ఏప్రిల్ 30 అక్షరం ప్రతినిధి**





గచ్చిబౌలి డివిజన్ వాహన వినియోగదారులకు నాణ్యమైన పెట్రోల్ అందించడం కోసం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ గోపనపల్లి లో నూతనంగా ఏర్పాటు చేసిన భారత్ పెట్రోల్ బంక్ ను యజమానులు, స్థానిక కార్పొరేటర్ వి. గంగాధర్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ, శేరిలింగంపల్లి మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. ప్రజా సేవతో పాటు పదిమంది కి ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు వ్యాపారాన్ని వృద్ధి చేయడం కోసం గంగాధర్ రెడ్డి చేస్తున్నా సేవలు అభినందనియమని తెలిపారు. ప్రజా సేవలో రాణించినట్లే వ్యాపారం లో కూడా రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో బీపీసీఎల్ హైదరాబాద్ చెర్లపల్లి, టెరిటరీ మేనేజర్ గురు రాజ్ సాంచ్, టెరిటరీ కో ఆర్డినేటర్, కార్తీక్, మియాపూర్ కార్పొరేటర్ ఉప్పల పాటి శ్రీకాంత్, చందానగర్ డివిజన్ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి,పలువురు ప్రముఖులు, సీనియర్ నాయకులు,డివిజన్ నాయకులు, బీజేపీ శ్రేణులు, భక్తులు, గోపనపల్లి గ్రామం వాసులు, మహిళలు, స్థానిక నేతలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## "కృష్ణవేణి" పదవ తరగతి ఫలితాలలో విజయ కేతనం

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఏప్రిల్ 30 అక్షరం న్యూస్:**









పదవ తరగతి ఫలితాలలో కృష్ణవేణి విద్యాసంస్థల నుండి పులి.రేవర్షిని 568, బర్ల.శ్రీనిక 565, అక్షయ 561, శ్రీవల్లి 558 మార్కులతో పాటు మొత్తం 22 మంది విద్యార్థులు 500 మార్కులపైగా సాధించి రామగిరి మండలంలో ముందు వరుసలో నిలిచారు. పాఠశాల కరస్పాం డెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి, ప్రధానోపాధ్యాయులు బర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ఇట్టి విజయం నకు కృషి చేసిన విద్యార్థిని, విద్యార్థులకు శుభాకాంక్షలు ఉపా ధ్యాయిని ఉపాధ్యాయులకు, పోషకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు శ్రీధర్ బాబు, అనిల్ కుమార్ రెడ్డి, రంజిత్ రెడ్డి మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఏప్రిల్ 30 అక్షరం న్యూస్:**

రామగిరి మండలం బేగంపేట గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త చిప్ప సంపత్ దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించి చిప్ప సంపత్ మిత్రుల ద్వారా సేకరణ చేసిన 13 వేల రూపాయలు బుధవారం వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేయడం జరిగింది..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రామగిరి మండల అధ్యక్షులు రోడ్డ బాపన్న , బేగంపేట యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఊదరి కుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సందెల కుమార్ , బొజ్జ రామ్మూర్తి, బొజ్జ శ్రీనివాస్ , గంధం రమేష్ , బాణాల సత్యనారాయణ, , తీగల రాజమల్లు , శ్రీరాముల కుమార్ యాదవ్, బుర్ర సతీష్, మాదాసి శ్రీనివాస్ ,సీదర్ల రమేష్ , మాదాసి రాజమల్లు, కెక్కర్ల శ్రీనివాస్ , కెక్కర్ల రత్నాకర్ , కెక్కర్ల రమణ, కెక్కర్ల కుమార్, డాక్టర్ సురేష్, బొంతల సదానందం, బొంతల రవి, చొప్పరి సంజీవ్, కొత్తూరి మోహన్ , సుద్దాల కిరణ్ , నాగవెల్లి శ్రావణ్ , మాదాసి శ్రావణ్, రంగం దశరథం , కందుకూరి శ్యామ్,సందెల శ్రీనివాస్ , పాలపండ్ల రమేష్, లక్కార్తి శ్రీనివాస్, ఆడెపు మోగిలి, వేముల కర్ణాకర్, అంకతి కుమార్, ఆరెంద రాజు, ఏట రమేష్ , కట్కూరి కుమార్ , రేగళ్ల లక్ష్మణ్ , జంగపెల్లి శ్రీనివాస్, రేణికుంట్ల సురేష్ , చిప్ప జంపన్న, పాల్గొన్నారు .

## పరశురాముడి జయంతి ఉత్సవాలో పాల్గొన్న రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్




**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 30 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**
స్థానిక 33వ డివిజన్ ముఖ్య నాయకులు బండి రాము ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి పరశురాముడి జయంతి వేడుకలకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ , అధ్యక్షులు బొంతల రాజేష్ హాజరయ్యారు. పరశురాముడు విగ్రహానికి ఎమ్మెల్యే పూలమల వేశారుఈ సందర్భంగా పరిసర డివిజన్ ముఖ్య నాయకులు ముస్తఫా , ప్రకాష్ , ఉదయ్ రాజ్ మరియు ముఖ్య నేతలతో కలిసి పరశురాముడి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారుఈ కార్యక్రమంలో బస్తీ పెద్దమనుషులు , మహిళలు, యువకులు, కాంగ్రెస్ పార్టీ తాజా మాజీ కార్పొరేటర్లు, పలు డివిజన్ల అధ్యక్షులు ,అన్ని విభాగాల అధ్యక్షులు పాల్గొన్నారు .

## భారతి కి నివాళులర్పించిన... మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ సీతారాములు



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 30 (అక్షరంన్యూస్)**
వైరా మున్సిపాలిటీ 14వ వార్డు ఇందిరానగర్ కాలనీలో బుధవారం గొల్లవారు భారతి దశదిన కర్మకు హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన వైరా మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ ముల్లపాటి సీతారాములునివాళులర్పించారు .ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ 14 వ వర్డ్ ఇంచార్జ్ ఆదూరి ప్రేమ్ కుమార్ , బిఆర్ఎస్ పార్టీ వైరా పట్టణ నాయకులు నందిగామ మనోహర్,కొమ్ము విజయ్, వాళ్ళందాసు రవి,చట్ల దానియేలు,దేవరపల్లి కాంతారావు ,పమ్మి వంశీ పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ బొర్రా వెంకటేశ్వరావు

### నాలుగో వర్ధంతి కి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన నివాళి..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 30/ వైరా (అక్షరంన్యూస్)**
వైరా మున్సిపాలిటీలో మాజీ సర్పంచ్ బొర్రా వెంకటేశ్వరావు నాలుగో వర్ధంతి సందర్భంగా బుధవారం రింగ్రోడ్డు సెంటర్ నందు ఆయన చిత్రపటానికి పూలమాలేసి ఘనంగా నివాళులర్పించారు మాజీ మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ వెంకటేష్ రావు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కొనియాడారు. ఈ కార్యక్రమానికి వైరా పట్నం కాంగ్రెస్ అధ్యక్షులు ఎదురూరు సీతారాములు వైరా రూరల్ అధ్యక్షులు శీలం వెంకటరెడ్డి సొసైటీ అధ్యక్షులు బొర్రా రాజశేఖర్, కట్ల రంగారావు ధర్నా రాజశేఖర్ .ఇటుకల మురళి. కిషోర్. సంతోష్ రహీం. సైదులు. సీతారాములు. గంగారావు. జెడి రత్నం. పమ్మి దాసు .కాకాటీ నరసరావు మచ్చ రామారావు .రేచర్ల సత్యం. పాశు రవి. తిరుపతి శీను. మచ్చ బుజ్జి . కోసూరి శీను. పాలేటి నరసరావు. కొల్లి రాంబాబు. అన్వర్ పాషా. తదితరులు పాల్గొన్నారు.

## భారతి దశదినకర్మకు హాజరైన.. ఖమ్మం మాజీ ఎంపీ నామ పి ఏ నాగరాజు..



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 30 /వైరా (అక్షరంన్యూస్)**
ఖమ్మం జిల్లా వైరా మున్సిపాలిటీ 14వ వార్డు ఇందిరానగర్ కాలనీలో బుధవారం గొల్లవారు భారతి దశదిన కర్మకు హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు పిఏ నాగరాజు , నామా అనుచరులతో పాటు వైరా మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ ముల్లపాటి సీతారాములు బిఆర్ఎస్ పార్టీ 14 వ వర్డ్ ఇంచార్జ్ ఆదూరి ప్రేమ్ కుమార్ , కొమ్ము విజయ్ బిఆర్ఎస్ పార్టీ వైరా పట్టణ నాయకులు నందిగామ మనోహర్ వల్లందాస్ రవి, కొమ్ము రాము కొమ్ము లక్ష్మణ్, గొడ్డుగోర్ల ఉపేందర్ ఆంతోటి పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

## రజోత్సవాల పేరుతో తెలంగాణ

# ప్రజలను మరో మారు మోసం చేసిన కేసీఆర్..

### కాంగ్రెస్ నేత పరికపల్లి శ్రీనివాస్



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 30 /వైరా (అక్షరంన్యూస్)**
భారత రాష్ట్ర సమితి 25వ రజోత్సవ కార్యక్రమంలో తెలంగాణ ప్రజలను మరో మారు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్రావు మోసం చేశారని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పరికపల్లి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బుధవారం కొనిజర్ల మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పరికపల్లి మాట్లాడుతూ...
భారత రాష్ట్ర సమితి తొమ్మిది సంవత్సరాల పరిపాలనలో తెలంగాణ ప్రజానీకం అనేక ఇబ్బందులు పడ్డారని బూటకపు హామీలు ఇచ్చి రెండుసార్లు అధికారంలోకి వచ్చిన అప్పటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు రైతు సోదరులకు ఏకకాలంలో రుణమాఫీ, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, దళితుడికి మూడెకరాల భూమి, దళితుడిని ముఖ్యమంత్రి, నిరుద్యోగులకు ఇంటికొక ఉద్యోగం, ఉన్నత చదువులు చదివిన నిరుద్యోగ యువతీ, యువకులకు నెలకు 5000 రూపాయలు అనేక బూటకపు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసింది కాకుండా మిర్చి రైతు సోదరులు తమ పండించిన పంటకు మద్దతు ధర కావాలని అడిగితే సంకెళ్లు వేసి జైలుకు పంపించిన చరిత్ర, తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ భూములు దళిత, గిరిజన రైతులు సాగు చేసుకున్నటువంటి ప్రభుత్వ భూములను అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేసుకొని రియల్ ఎస్టేట్ వ్యాపారం, వెంచర్లు వేసుకొని
వారి పొట్టకొట్టి నాన ఇబ్బందులకు గురిచేసిన చరిత్ర బిఆర్ఎస్ వారిదే, నాయకులదే... తెలంగాణ ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఐదు సంవత్సరాల కాలంలో అమలు చేసే పథకాలను ఒక సంవత్సరం కాలంలోనే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఉచిత గ్యాస్, ఇందిరమ్మ ఇండ్లు, రైతు సోదరులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ ఉన్నత చదువులు చదువుకున్న నిరుద్యోగ యువతీ, యువకులకు 60 వేల ఉద్యోగాలు నియామకంతో పాటు సెల్ఫ్ డెవలప్మెంట్ కోసం రాజీవ్ యువ వికాసం రుణాలు, పేద ప్రజల ఆకలి తీర్చేందుకు సన్న బియ్యం పథకం, రైతు సోదరులు పండించిన సన్న వడ్లకు క్వింటాలకు 500 బోనస్ లు తెలంగాణ ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కే దక్కింది. వామపక్ష తీవ్రవాద నిర్మూలన విషయంలో ఆపరేషన్ కాగర్ ను వెంటనే నిలిపివేసి శాంతిచర్చలు జరపాలని నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

# బాపూజీ నగర్‌లో పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ ఎం ఎస్ రాజ్ ఠాకూర్ వారి సతీమణి మనాలి ఠాకూర్ బుధవారం గోదావరిఖని బాపూజీ నగర్‌లో జరిగిన శ్రీ పోతరాజు సవిత పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం కు ముఖ్య అతిథిగా హాజరై పూజలో పాల్గొన్నారు.ఈ మహోత్సవం ఈ రోజు అనగా బుధవారం రోజున సంప్రదాయబద్ధంగా మరియు శాస్త్రోక్తంగా నిర్వహించబడింది. ఉదయం 10:21 నిమిషాలకు ప్రత్యేక పూజలు, హోమాలు మరియు విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఆలయ పరిసరాలు భక్తుల ధార్మికతతో నిండిపోయాయి.ఈ పవిత్ర కార్యక్రమాన్ని శ్రీమతి - శ్రీ మహంకాళి రాజ్యలక్ష్మి-స్వామి మరియు అలేటి కుటుంబం, అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ విగ్రహ ప్రతిష్ఠ ద్వారా భక్తులకు ఆధ్యాత్మిక శాంతి చేకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఎంఎల్ఏ శ్రీ ఎం ఎస్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, "ఇలాంటి దైవిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యత, భక్తి మరియు సాంస్కృతిక విలువలను పెంపొందిస్తాయి" అని చెప్పారు. కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు, స్థానిక ప్రజలు హాజరై విజయవంతం చేశారు.ఇంకా ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మాజీ కార్పొరేటర్లు,సీనియర్ నాయకులు,డివిజన్ అధ్యక్షుడు హరీష్,వెంకటేష్,సతీష్,ప్రసాద్,అన్వార్,రఘు,యూత్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ కుడిదల శివ,ప్రవీణ్, సురేష్,వసంత్,శ్రీకాంత్,సందేశ్,రాజు,అజయ్ సింగ్,సాయి,హేమంత్,జంపులు,సన్నీ,శ్రీనివాస్,బిక్షపతి ఇంకా డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి పొంగులేటి..





**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 30 (అక్షరంన్యూస్)**
ఖమ్మం : తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం జిల్లాలో బుధవారం పర్యటించారు.
పర్యటనలో భాగంగా మధిర నియోజకవర్గం చింతకాని మండలం కొదుమూరులో జరిగిన కన్నేటి సురేష్ వివాహానికి, ఖమ్మం నియోజకవర్గం మేకల బిక్షమయ్య నగర్ లోని ఎంబి గార్డెన్స్ , పాలేరు నియోజకవర్గం వెంకటగిరి క్రాస్ రోడ్డులోని శ్రీ హర్ష కన్వెన్షన్, దానవాయిగూడెంలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్, కస్నా తండాలో తెల్లబోయిన రత్నాకర్ వివాహ వేడుకకు, రెడ్డిపల్లిలోని అమ్మ ఫంక్షన్ హాల్లో జరిగిన ఓ వివాహ వేడుకకు అదేవిధంగా కూసుమంచి మండలం పాలేరు గ్రామంలో జరిగిన ఓ శుభకార్యానికి హాజరయ్యారు. పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు.

# ధాన్యం డబ్బులను వెంటనే చెల్లించాలి




**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) ఏప్రిల్ 30:**
కొనుగోలు చేసిన ధాన్యంకు సంబంధించిన డబ్బులను రైతులకు వెంటనే చెల్లించాలనిసిపిఐ మండల కార్యదర్శి కావటి యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని ఇబ్రహీంపూర్ లో బుధవారం జరిగిన సిపిఐ గ్రామ మహాసభలో కావటి యాదగిరి మాట్లాడుతూ పొగాకు సాగు చేసిన రైతులకు కన్నీళ్లే మిగిలాయని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. వడగళ్ల వానకు ధాన్యం ధ్వం సం కాళ్లుండ కొనుగోళ్లను మరింత వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. కార్యక్రమంలో చింత యాదగిరి, పండ గ మల్లేష్, అంజయ్య, కుమార్, నాగరాజు, ధర్మారెడ్డి, జయమ్మ, ఎల్లమ్మ పాల్గొన్నారు. అనంతరం ఇబ్రహీంపూర్ గ్రామ సిపిఐ కార్యదర్శిగా పండుగ మల్లేష్, సహాయ కార్యదర్శిగా చింత యాదగిరి. దాసన్నగూడెం గ్రామ కార్యదర్శిగా కోమటిరెడ్డి నర్సిరెడ్డి, సహాయ కార్యదర్శిగా జేరిపోతుల దేవస్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.






# బీట్‌రూట్ ఇడ్లీ..

ఇడ్లిలలో చాలా రకాలు ఉటాయి. ప్రతి ఒక్కరికీ ఇవి ఎంతో ఇష్టమైన అల్పాహారం. వీటిని చేసుకోవడం కూడా సులభం. అలాగే సులువుగా అరిగిపోతాయి కూడా. అయితే మీరెప్పుడైనా బీట్‌రూట్ ఇడ్లీలు తిన్నారా? ఇవి అచ్చం గులాబీ పువ్వుల మాదిరిగానే ఉంటాయి. వీటిని చేసుకోవడం కూడా చాలా సులభమైన ప్రక్రియ. ఈ స్టోరీలో మేము బీట్‌రూట్ ఇడ్లీ ఎలా చేసుకోవాలి? దానికి కావాల్సిన పదార్థాలు ఏంటి అనేది తెలుసుకుందాం. కావలసిన పదార్థాలు: బియ్యం – రెండు కప్పులు మినపప్పు – ఒక కప్పు బీట్రూట్ – ఒకటి నెయ్యి – ఒక స్పూన్ ఉప్పు – రుచికి సరిపడా తయారీ విధానం: ఈ బీట్‌రూట్ ఇడ్లీ తయారు చేయడానికి ముందుగా బియ్యం, మినపప్పును విడివిడిగా కడిగి ఆరు గంటల పాటు నానబెట్టుకోవాలి. అలాగే ఒక బీట్‌రూట్ తీసుకొని శుభ్రం చేసుకోవాలి. దానిని చిన్న చిన్న ముక్కలుగా కట్ చేసుకొని, మిక్సీలో వేసుకొని మెత్తగా రుబ్బుకోవాలి. ఇప్పుడు నానబెట్టిన బియ్యం, మినపప్పును ఆ గంటల తరువాత మిక్సీలో మెత్తగా రుబ్బుకోవాలి. రెండింటిని కలిపి ఉప్పు వేసి బాగా కలుపుకోవాలి. బీట్రూట్ పేస్ట్‌ను కూడా ఇందులో కలిపి మిశ్రమాన్ని రాత్రిపూట పులియబెట్టాలి. ఆ తరువాత ఇడ్లీ పాత్రలో ఈ బీట్‌రూట్ పేస్ట్ కలిపిన పిండిని పోసుకొని ఉడికించాలి. ఆ తరువాత ఇడ్లీలను తీసుకొని ఓ ప్లేట్‌లో పెట్టుకుంటే బీట్‌రూట్ ఇడ్లీలు సిద్ధమైనట్లే. వీటిని వేడి వేడిగా కొబ్బరి చట్నీతో లేదా సాంబార్‌తో తినొచ్చు.

# మార్పు మీరే గమనిస్తారు!



ఈ మధ్య కాలంలో పిల్లలను పెంచడం చాలా సవాలుగా మారింది. ఉద్యోగం, వృత్తి, వ్యాపారాల్లో తల్లిదండ్రులు బిజీగా ఉండడం వల్ల పిల్లలను సరైన రీతిలో పెంచలేకపోతున్నారు. వారికి సరైన గైడెన్స్ ఇవ్వలేకపోతున్నారు. అలాగే క్రమశిక్షణ నేర్పించలేకపోతున్నారు. దీని కారణంగా పిల్లలు పెరుగుతున్న కొద్దీ మొండిగా, కోపంగా మారుతున్నారు. వారిని అదుపులో ఉంచడం, చెప్పిన మాటను వినేలా చేయడం సవాలుగా మారుతోంది. దీంతో పిల్లల మొండితనం ఎలా కంట్రోల్ చేయాలో తెలియక తల్లిదండ్రులు తలలు పట్టుకుంటున్నారు. అయితే పిల్లలు తమ మాట వినేలా చేయాలంటే తల్లిదండ్రులు వారిపట్ల వ్యవహరించే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఈ జాగ్రత్తల వల్ల పిల్లల తీరులో మార్పు వస్తుంది. అలాగే పిల్లలు మొండిగా కాకుండా మృదువుగా మారతారు. ఆ జాగ్రత్తలేమిటో ఇప్పుడు తెలుసుకుందాం. "పిల్లలకు ఏ వయసులో టీ, కాఫీలు ఇవ్వాలో తెలుసా?" భయపెట్టడం, బెదిరించడం చేయడకూడదు పిల్లల మొండితనం పోవాలంటే వారితో సానుకూలంగా మాట్లాడాలి. వారిని భయపెట్టడం, బెదిరించడం, వాదించడం, వారిని కొట్టడం వంటివి చేయకూడదు. పిల్లలకు చెడు అలవాట్లపై ఒక అవగాహన కల్పించాలి. ఒకవేళ వారుతప్పుగా ప్రవర్తిస్తున్నట్లైతే.. వారికి మంచి ఏదో చెడు ఏదో ఒక స్నేహితుడి మాదిరిగా చెప్పడానికి ప్రయత్నించండి. ఇలా చేయడం వల్ల వారికి మంచి చెడులపై అవగాహనతో పాటు మొండితనం కూడా వెళ్ళిపోతుంది."బిజీగా ఉన్నారని పిల్లల లంచ్ ఇవి పెట్టడం చాలా డేంజర్..తల్లి తెలుసుకోవాల్సిన మొదటి విషయం ఇదే!" పిల్లలకు రూల్స్ పెట్టడం, బెదిరించడం కఠినంగా వ్యవహరించడం వల్ల వారు ఒత్తిడికి లోనవుతారు. దీని కారణంగా వారు ఒంటరిగా ఉన్న సమయాల్లో కలత చెందుతారు. అందుకే పిల్లలను అన్ని విధాలుగా ప్రోత్సాహం అందించాలి. వారిని ప్రతి పనిలోనూ ప్రేరేపించాలి. బాగా చదివితే బహుమతులు ఇవ్వడం, లేదా కొనిస్తామని చెప్పడం చేయాలి. ఇలా చేయడం వల్ల వారిలో మంచి ప్రవర్తన, మంచి ప్రదర్శన కారణంగా బహుమతులు దొరుకుతాయని నమ్మకం ఉంటుంది. నో అంటే నో పిల్లలకు ఇంట్లో కొన్ని రూల్స్ పెట్టినపుడు ఆ రూల్స్‌కు కట్టుబడి ఉండాలి. ఒకసారి నో చెప్పిన మాటపై లేదా వ్యవహారంపై నో అంటే నో అనే ధోరణితో ఉండాలి. వారు ఎంత మారం చేసినా, ఎంత ఏడ్చినా, వారికి ఒత్తిడికి లొంగకూడదు. మీరు లోగిపోతే ఆ రూల్స్‌కు విలువ ఉండదు. ప్రతీసారి ఇలానే చేసే అవకాశం ఉంది. మరింత మొండిగా మారే ప్రమాదం ఉంది. "ఈ ఆహారపదార్థాలను ఎక్కువ మంట మీద వండితే క్యాన్సర్ రావడం పక్క" ప్రశాంతంగా వ్యవహరించండి పిల్లలు మొండిగా ఉన్నప్పుడు చాలామంది తల్లిదండ్రులు తమ ఓపికను కోల్పోతుంటారు. ప్రశాంతంగా లేకుండా కఠినంగా వ్యవహరిస్తుంటారు. కొందరు తల్లిదండ్రులు పిల్లలపై అరుస్తుంటారు. వారిని కొడతారు కూడా. పిల్లల పట్ల ఇలా వ్యవహరించడం ఏమాత్రం మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. ఇలా చేయడం వల్ల పిల్లలు ఇంకా మొండిగా మారే అవకాశం ఉందని చెబుతున్నారు. పిల్లలు మొండితనం ప్రదర్శించేటప్పుడు భావోద్వేగాలకు లోనవకుండా ప్రశాంతంగా ఉంటూ వారి చర్యలపై స్పందించాలట. ప్రశాంతంగా ఉంటూ వారిని మార్చే ప్రయత్నం చేయాలట.

# డాలర్‌తో పోలిస్తే ఆల్ టైం కనిష్టానికి రూపాయి.. ఎందుకంటే..

కెనడా, మెక్సికో, చైనాలపై ట్రంప్ సుంకాలు ప్రపంచవ్యాప్తంగా వాణిజ్య యుద్ధం భయాలను రేకెత్తించాయి. దీంతో సోమవారం (ఫిబ్రవరి 3, 2025) భారత రూపాయి విలువ 67 పైసలు తగ్గి %ఖూ% డాలర్‌తో పోలిస్తే రికార్డు కనిష్ట స్థాయి 87.29కి చేరుకుంది.
అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ (%నశీఖశ్రీస ˉతీబఎజూ%) ఇటీవల పలు దేశాలపై సుంకాల విధింపు నిర్ణయాల కారణంగా కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ క్రమంలోనే ప్రపంచవ్యాప్తంగా వాణిజ్య యుద్ధం ఆందోళనలు మొదలయ్యాయి. ఈ క్రమంలోనే భారత స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో కొనసాగుతున్నాయి. ఇదే సమయంలో 2025 ఫిబ్రవరి 3న భారత రూపాయి (%×అఎఖుఅ =బజూవవ%) డాలర్‌తో పోలిస్తే 87.29కి పతనమైంది. ఈ క్రమంలో అత్యంత కనిష్ట స్థాయికి చేరుకుంది. ట్రంప్ అధిక సుంకాల విధింపులు, అమెరికా డాలర్‌కు ఉన్న అధిక డిమాండ్ వల్ల ఇది జరిగిందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు.
ట్రంప్ బెదిరింపులు.. టంప్ సుంకాల బెదిరింపులు ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల కరెన్సీలను ప్రభావితం చేశాయి. దీంతో డాలర్‌కు పెరిగిన డిమాండ్ కారణంగా రూపాయి మరింత పతనమైంది. ముఖ్యంగా చమురు దిగుమతులు, డాలర్ క్రయవిక్రయాల నేపథ్యంలో అమెరికా డాలర్ సూచిక వృద్ధి చెందడం వల్ల భారత రూపాయి మరింత బలహీనంగా మారింది. రూపాయి విలువ 87.29 వద్ద ప్రారంభమైంది. ఇది శుక్రవారం ముగింపుతో పోలిస్తే 67 పైసలు తగ్గింది. ఇక డాలర్ విషయానికి వస్తే ఇండెక్స్ 109.77 వద్ద ట్రేడవుతోంది, ఇది గతంతో పోలిస్తే 1.30 శాతం పెరిగింది.
.ఈ పరిణామాలు యూరో, యెన్, ఇతర ఆసియా కరెన్సీలపై కూడా ప్రభావం చూపించాయి. యూరో 1.0224, 1.2261, జపాన్ యెన్ 155.54కి పడిపోయాయి. ఈ సమయంలో బ్రెంట్ క్రూడ్ చమురు ధరలు 0.71 శాతం పెరిగి 76.21కి చేరుకున్నాయి. ఇది ప్రపంచవ్యాప్తంగా చమురు మార్కెట్‌లో మరిన్ని మార్పులను సూచిస్తుంది. దీంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, కెనడా, మెక్సికో, చైనాపై సుంకాలు విధించి, అంతర్జాతీయ వాణిజ్య సంబంధాల్లో ఉద్రిక్తతను సృష్టించారని నిపుణులు చెబుతున్నారు.ఈ సుంకాల విషయంలో..ఇప్పటికే కెనడా, మెక్సికో తమపై విధించిన సుంకాలకు ప్రతీకారంగా సమాధానమిచ్చే ప్రయత్నాలు చేశాయి. అయినప్పటికీ ఈ పరిస్థితులు ప్రపంచ ఆర్థిక మార్కెట్లలో అనిశ్చితిని పెంచి, భారత రూపాయిపై ఒత్తిడి తెచ్చాయి. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఈ నిర్ణయాల విషయంలో వెనక్కి తగ్గుతారా లేదా ఇలాగే కొనసాగిస్తారా లేదా అనేది చూడాలి. ఇలాగే కొనసాగితే ప్రపంచ మార్కెట్లకు ఇబ్బంది తప్పదని నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.




జీఎసటీ రేట్లనీ హేతుబద్ధీకరించాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు సమాచారం. ఇందుకోసం ఇప్పటికే కసరత్తు ప్రారంభమైనట్లు అధికార వర్గాలు చెప్పాయి...ఇక జీఎసటీ రేట్ల హేతుబద్ధీకరణ !న్యూఢిల్లీ: జీఎసటీ రేట్లనీ హేతుబద్ధీకరించాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు సమాచారం. ఇందుకోసం ఇప్పటికే కసరత్తు ప్రారంభమైనట్లు అధికార వర్గాలు చెప్పాయి. రాష్ట్రాల ఆర్థిక మంత్రులతో కూడిన మంత్రుల బృందం (జీఓఎం) దీనిపై ఇప్పటికే కసరత్తు చేస్తోంది. తాజా కేంద్ర బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ రూ.12 లక్షల లోపు వార్షిక ఆదాయం ఉండే వ్యక్తులకు పూర్తి పన్ను మినహాయింపు ప్రకటించారు. దాంతో పాటు వ్యక్తిగత ఆదాయ పన్ను చెల్లింపుల భారం తగ్గేలా పన్నుల శ్లాబులనీ సవరించారు. జీఎసటీ రేట్ల హేతుబద్ధీకరణ విషయంలోనూ ఇదే పద్ధతి అనుసరించాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తున్నట్టు సమాచారం. అయితే ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలను కూడా కలుపుకోవాలని యోచిస్తున్నట్టు భావిస్తున్నారు. త్వరలో జరిగే జీఎస్‌టీ మండలి సమావేశం ఇందుకు వేదిక అయ్యే అవకాశం ఉందని భావిస్తున్నారు. కేంద్ర–రాష్ట్ర ప్రభుత్వాల జీఎసటీ ఆదాయాలకు గండి పడకుండా, మధ్య తరగతి ప్రజలపై పన్ను పోటు తగ్గేలా ఈ హేతుబద్ధీకరణ ఉండాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నట్టు తెలుస్తోంది.

*మధ్యాహ్నం కొబ్బరి బొండాలు తాగుతారు. అయితే ఎండలో కొబ్బరి బొండాలు తాగడం వలన ఎలాంటి ఉపయోగాలు ఉంటాయి?, ఎలాంటి సమస్యలు వస్తాయి అనేది మీకు ఎవరూ చెప్పి ఉండరు. ఈ స్టోరీలో మేము ఆ విషయాలన్నీ మీకోసం వివరించాము. వాటిని పూర్తిగా చదివి, పూర్తి వివరాలు తెలుసుకోండి. ఎండలో కొబ్బరి బొండాలు తాగడం వలన కలిగే ప్రయోజనాలు శరీరానికి*



# ఎండలో కొబ్బరి బొండాలు తాగుతున్నారా?

ఎండాకాలం వచ్చేసింది. ఉదయం చలి, మధ్యాహ్నం ఎండలు దంచికొడుతున్నాయి. ఎండల నుంచి ఉపశమనం పొందడానికి చాలా మంది **"తమలపాకుతో తమాషాలు కాదు..**తల్లిలా మేలు,క్యాన్సర్ ని కూడా అడ్డుకుంటుంది!" ఎండలో కొబ్బరి బొండాలు తాగడం వలన శరీరానికి తక్షణ చల్లదనం అందుతుంది. అలాగే శరీరంలోని వేడిని ఇది తగ్గిస్తుంది. దీని వల్ల శరీరంలోని నీరు త్వరగా ఇంకిపోకుండా ఉంటుంది. అలాగే చాలాసేపు వరకు దాహాన్ని నివారించుకోవచ్చు. డీహైడ్రేషన్ బారి నుంచి రక్షిస్తుంది "ఈ గింజలు తింటే జుట్టు రాలడం తగ్గిపోతుంది, ఎంత గుంజినా ఒక్క వెంట్రుక కూడా ఊడదు!" కొబ్బరి బోండాల్లో ఎలక్ట్రోలైట్స్, ఇతర ముఖ్యమైన పోషకాలు చాలా ఎక్కువగా ఉంటాయి. ఇవి శరీరానికి కావాల్సిన పోషకాలను అందిస్తుంది. అలాగే డీహైడ్రేషన్‌ను నివారిస్తుంది. అలాగే ఎండదెబ్బ తగలకుండా రక్షిస్తుంది. జీర్ణక్రియకు మంచిది కొబ్బరి నీరు జీర్ణక్రియను మెరుగుపరచడానికి, అలాగే మలబద్ధకం సమస్యను తగ్గించడానికి సహాయపడుతుంది. జీర్ణ సంబంధిత సమస్యలతో బాధపడుతున్న వ్యక్తులు కొబ్బరి నీళ్లు తాగడం వల్ల ఆ సమస్యల నుంచి ఉపశమనం పొందొచ్చు.
రోగనిరోధక శక్తిని పెంచడం కొబ్బరి బొండాలు ఆరోగ్యానికి చాలా మంచిదని వైద్య నిపుణులు చెప్పిన విషయం తెలిసిందే. ఎందుకంటే ఇది విటమిన్లు మరియు ఖనిజాలను కలిగి ఉంటుంది. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. అలాగే మనం వైరల్ ఇన్ఫెక్షన్స్ బారి నుంచి తప్పించుకోవడానికి ఉపయోగపడుతుంది.
చర్మ ఆరోగ్యానికి మంచిది కొబ్బరి నీరు చర్మాన్ని తేమగా ఉంచడానికి మరియు మొటిమలను నివారించడానికి సహాయపడుతుంది. అందుకే కొబ్బరి నీళ్లు తాగడం వలన శరీరానికి కావాల్సిన తేమ అందుతుంది. అలాగే చర్మం ఆరోగ్యంగా, మృదువుగా, యవ్వనంగా కనిపిస్తుంది. ఇలాంటి రియాలిటీ షో ఎక్కడా చూసి ఉండరు**కొబ్బరి బొండాలు తాగడం వలన కలిగే సమస్యలు: అధిక చక్కెర:** కొబ్బరి నీటిలో చక్కెర స్థాయిలు ఎక్కువగా ఉండే అవకాశాలు చాలా ఎక్కువగా ఉంటాయి. కాబట్టి డయాబెటిస్ ఉన్నవారు దీనిని పరిమితంగా తీసుకోవాలి. ఒకవేళ ఎక్కువగా తీసుకుంటే కొన్ని సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. **కిడ్నీ సమస్యలు:** కొబ్బరి నీటిలో పొటాషియం అధికంగా ఉంటుంది, కాబట్టి కిడ్నీ సమస్యలు ఉన్నవారు దీనిని ఎక్కువగా తీసుకోకూడదు. ఇందులోని పొటాషియం కారణంగా ఆ సమస్యలు ఎక్కువయ్యే అవకాశాలు ఉంటాయి. కొబ్బరి నీటికి కొంతమందికి అలెర్జీ ప్రతిచర్యలు ఉండవచ్చు. అందుకే కొబ్బరి నీరు అంటే అలర్జీ ఉన్న వ్యక్తులు వాటి జోలికి వెళ్లకపోవడమే మంచిది.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మూడు ఎకరాల జామాయిల్ తోట దగ్ధం ..

**మూడు కరెంటు మోటార్లు దగ్ధం..**

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 30 /తల్లాడ (అక్షరంన్యూస్)

అన్నారుగూడెం గ్రామంలో దొడ్డ రవి అనే రైతు మూడు ఎకరాల జామాయిల్ తోట గత రెండు సంవత్సరాల క్రితం వేయడం జరిగినది ఇంకొక్క సంవత్సరం పెరిగితే ఫలదీకరించి కర్ర కటింగ్ కొచ్చే దశ వస్తుంది ఈరోజు మధ్యాహ్నం పొలం పక్కనే ఉన్నటువంటి లెవెన్ కె.వి వైర్లు లూజుగా ఉండి గాలికి కొట్టుకొని షార్ట్ సర్క్యూట్ అయి కిందనున్న గడ్డిపై ఆ నిప్పురవ్వలు పడి తోటంతా కాలిపోవడం జరిగినది అక్కడే వ్యవసాయ భావికి ఉన్నటువంటి రైతులవి దొడ్డ శంకరయ్య దొడ్డ శ్రీనివాసరావు కరెంటు మోటర్లు కూడా కాలిపోవడం జరిగినది సుమారుగా రైతులకు సుమారుగా ఐదు ఆరు లక్షల రూపాయలు నష్టం వాటిల్లినది ఈ విషయాన్ని తెలుసుకొని భాజపా నాయకులు ఆపతి వెంకట రామారావు కాలిపోయిన తోటలను పరిశీలించడం జరిగింది రైతులకు త్రివరమైన నష్టం జరిగినది ఇంకొక సంవత్సరంలో కటింగ్ వచ్చేటటువంటి తోట సుమారుగా 10 లక్షల ఆదాయం వచ్చే పరిస్థితిలో నేడు అది పనికిరాకుండా పోయింది కాబట్టి వ్యవసాయ శాఖ వారు గాని విద్యుత్ శాఖ వారు గాని నష్టపోయిన రైతుల క్షేత్రాన్ని పరిశీలించి తగిన పరిహారం ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాను ఈ పరిశీలనలో స్థానిక రైతులు దొడ్డా చిన్న శ్రీనివాసరావు దొడ్డ రవి దొడ్డ శంకరయ్య నున్న వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు పరామర్శ..

**కాంగ్రెస్ పార్టీ నాయకులు**



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 30 (అక్షరంన్యూస్)

తల్లాడ మండలం పాత మిట్టపల్లి గ్రామంలో గ్యాస్ లీకేజ్ కారణంగా చనిపోయిన గుత్తికొండ సుశీలమ్మ, వరుణ్, తరుణ్ భౌతిక దేహాలను సందర్శించి వారికి నివాళులర్పించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్, వారాల అజయ్, శరత్, కటికి కిరణ్ కుమార్, అడపా అనిల్, కాపా మహేష్, దర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## జూపల్లి పురుషోత్తం రావు పటేల్ కుమారుని నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 30 (అక్షరంన్యూస్)

హైదరాబాద్: సత్తుపల్లి పట్టణం కు చెందిన జూపల్లి పురుషోత్తం రావు పటేల్, శైలజ దంపతుల చిన్న కుమారుడు అఖిల్ (బబ్లు)నిశ్చితార్థ వేడుకలో పాల్గొని కాబోయే వధువు వరులను ఆశీర్వదించిన టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు

## 10 వ తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఆర్నకొండ జిల్లా పరిషత్ విద్యార్థులు






చొప్పదండి /కరీంనగర్,ఏప్రిల్ 30 (అక్షరం న్యూస్)

10 వ తరగతి పరీక్ష ఫలితాల్లో జిల్లా పరిషత్ విద్యార్థులు ఉత్తమ ప్రతిను సాదించారుజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆర్నకొండ లో పరీక్షకు హాజరైన విద్యార్థులు 26 మందిలో 25 మంది ప్రథమ శ్రేణి పాసయ్యారు.ఒక్కరు ద్వితీయ శ్రేణిలో పాసై 100% ఫలితాలు సాధించారు.ఫస్ట్ డివిజన్ 25 విద్యారులు, సెకండ్ డివిజన్ ఒక్కరు, 500 కు పైబడి మార్కులు 9 మంది విద్యార్థులు, మొదటి 5 ర్యాంకులు అమ్మాయిలే సాధించారు.అబ్బాయిలలో 500 పై ఒక్కరికి వచ్చాయి.పాఠశాలలో ఎక్కువ మార్కులుఏ.జ్యోతి 544 మార్కులు సాధించి పాఠశాల స్థాయిలో టాపర్ గా మండల స్థాయిలో ఐదవ ర్యాంకు సాధించినది.పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు ,విద్యార్థుల తల్లిదండ్రులు పదవ తరగతి పరీక్షల లో విజయం సాధించిన విద్యార్థులందరికీ అభినందనలు తెలిపినారు.

# ఇందుర్తి రెవెన్యూ గ్రామాల మెమోంటోస్ ఆవిష్కరణ





- వైకల్యం మనిషికే గానీ మనసుకు కాదు
- హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతిరెడ్డి

కరీంనగర్/ చిగురుమామిడి/ ఏప్రిల్ 30 (అక్షరం న్యూస్)

వైకల్యమనేది మనిషికే కానీ మనసుకు కాదని... కవి, కళాకారుడు, గాయకుడు కల్వల రాజశేఖర్ రెడ్డి ప్రతిభ ముందు వైకల్యం చిన్నబోతుందని హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి అన్నారు. బుధవారం చిగురుమామిడి మండలం గాగిరెడ్డిపల్లె గ్రామంలో ఏర్పాటుచేసిన, ఇందుర్తి రెవెన్యూ గ్రామాల మెమోంటోస్ ఆవిష్కరణ కార్యక్రమం రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కల్వల రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కంది తిరుపతి రెడ్డి, గ్రామ ప్రత్యేకాధికారి ఖాజా మైనోద్దీన్ హాజరయ్యా.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రముఖ కవి, కళాకారుడు, గాయకుడు కల్వల రాజశేఖర్ రెడ్డి రచించిన ఇందుర్తి రెవిన్యూ గ్రామాల పద్య, కవిత్వ జ్ఞాపికల మెమొంటోస్ ఆవిష్కరించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. తాను జిల్లా స్థాయి కాదు, రాష్ట్రస్థాయి ఎదిగారని, తాను రైతుపై కవిగా ఒక పాటను వ్రాసి, గాయకుడిగా పాడి న పాట సభలో ప్రతి ఒక్కరిని ఆకట్టుకుందని అన్నారు.అంతర్జాతీయ ఢిల్లీ సంస్థచే అంతర్జాలంలో నిర్వహించబడిన, కవితలు, పద్యాలు, వ్యాసాల పోటీలో, ప్రథమ విజేతగా గెలుపొందడం, తెలంగాణ ప్రభుత్వం



చేపట్టిన దశాబ్ది ఉత్సవాల పండుగలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కవి సమ్మేళనం లో పాల్గొని తన కవిత ,గానం చేసినందుకు గాను ప్రశంసా పత్రం తో పాటు జ్ఞాపకం, అప్పటి అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ ఘనంగా సత్కరించి, ప్రశంస పత్రాన్ని అందజేసిన విషయాన్ని గుర్తు చేశారు.రానున్న రోజుల్లో కల్వల రాజశేఖర్ రెడ్డి, తన కవిత్వం, కళాకారుడిగా, గాయకుడిగా, రాష్ట్ర ,జాతీయ అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సన్నీల్ల వెంకటేష్, మాజీ జడ్పీటీసీ అందే స్వామి, మాజీ సింగిల్ విండో చైర్మన్ కోమటిరెడ్డి రామ్ గోపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ పుల్లూరి రాజు, ఇందుర్తీ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చింత పూల నరేందర్,ఇందుర్తీ ఉప సర్పంచ్ తోట సతీష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అందే సురేష్, సీపీఐ పార్టి సీనియర్ నాయకులు అందే చిన్న స్వామి, గ్రామపంచాయతీ కార్యదర్శి, గ్రామ ప్రజలు, వారి అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టం - రైతుల చుట్టం..





- ధరణి కంటే మెరుగైన చటిటట్టం భూ భారతి చట్టం...
- భూ భారతి చట్టంపై రైతులందరికీ అవగాహన
- సత్తుపల్లి ఎమ్మెల్యే శ్రీమతి మట్టా రాగమయి దయానంద్
- భూ భారతి ద్వారా రైతులకు న్యాయం జరగాలంటే ఆన్ లైన్ మనిటరింగ్ ఉండాలన్నారు.
- వ్యక్తులు తప్పులు చేయకుండా వ్యవస్థలో మార్పులు చేయాల్సిన అవసరం ఉందన్న ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్
- రైతులకు మెరుగైన సేవలు అందించే విధంగా రెవెన్యూ సిబ్బంది పని చేయాలి. ఆ దిశగా
- కలెక్టర్ చర్యలు తీసుకోవాలన్న ఎమ్మెల్యే రాగమయి

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 30 (అక్షరంన్యూస్)

తల్లాడ పట్టణంలోని ఆర్.బి గార్డెన్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సు కార్యక్రమంలో ఎమ్మెల్యే రాగమయి మాట్లాడుతూ రైతుకు భూమికి విడదీయ నిబంధన ఉంటుందన్నారు.రైతులకు అనేక సందర్భంలో భూమి అండగా ఉంటుందన్నారు. ధరణి పోర్టల్ తీసుకురావడంతో రైతులు ఇబ్బందులు పడ్డారని అన్నారు రైతుల పక్షాన రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుంది అన్నారు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టం ద్వారా రైతులకు న్యాయం జరుగుతుందన్నారు.

ధరణి కంటే మెరుగైన చట్టం భూ భారతి చట్టం అని భూ భారతి చట్టం ద్వారా రైతుల సమస్యలు పరిష్కరించడానికి అవకాశం లభించిందని అన్నారు. భూ సమస్యలను పరిష్కరించడానికి ఎప్పటికప్పుడు కొత్త చట్టలను రూపొందించుకుంటున్నామని తెలిపారు. 1971లో ఆర్ఓఆర్ చట్టం, 2020లో ధరణి, ఇప్పుడు భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చినట్లు తెలిపారు. భూ భారతి ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించడానికి, భూ రికార్డులలో జరిగిన తప్పులను సవరించడానికి అవకాశం లభించిదని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 10లక్షల సాదా బైనామా దరఖాస్తులను పరిష్కారానికి భూ భారతి చట్టం ద్వారా మార్గం సుగమం అయిందని తెలిపారు. అలాగే పార్ట్ బీ ద్వారా ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతుల సమస్యల పరిష్కారానికి అవకాశం లభిస్తుందని అన్నారు.

గతంలో జరిగిన పొరపాట్లను దృష్టిలో పెట్టుకొని భూభారతి చట్టం ద్వారా రైతులకు న్యాయం జరగాలంటే ఆన్లైన్ మానిటరింగ్ ఉండాలని సూచించారు. రైతులు ఆన్లైన్లోనే దరఖాస్తు చేసుకోవాలి ఆన్ లైన్ లోనే స్లాట్ బుక్ చేసుకునే వెసులుబాటు ఉండే విధంగా ఆన్లైన్ మానిటరింగ్ సిస్టంను రూపొందించాలని కలెక్టర్ గారికి సూచించారు. వ్యక్తిగతంగా తప్పులు చేయడానికి అవకాశం లేకుండా వ్యవస్థను అవినీతి రహితంగా మార్చినప్పుడే ప్రజలకు మేలు జరుగుతుందని వెల్లడించారు. ధరణి కంటే మెరుగైన చట్టం భూభారతి అని అయినప్పటికీ ఇంకా కొన్ని సవరణలు చేయాల్సిన అవకాశం ఉందని తెలిపారు. రైతుల సమస్యలు పరిష్కరించడానికి రైతులకు మెరుగైన సేవలు అందించే విధంగా రెవెన్యూ సిబ్బంది పనితీరు ఉండాలని ఆ దిశగా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కల్లూరు ఆర్డిఓ రాజేంద్ర గౌడ్, తల్లాడ తాసిల్దార్ సురేష్ కుమార్, ఎంపీడీవో సురేష్ బాబు, ఆర్ ఐ లు ఖాజా మొహినిద్దీన్, భాస్కర్ రావు, ఎస్సై బి. కొండలరావు,తల్లాడ మండల రెవెన్యూ ఉన్నతాధికారులు, తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి, దీవెల కృష్ణయ్య, గుర్రం శ్రీను జిల్లా కాంగ్రెస్ యువజన నాయకులు కటిక కిరణ్ కుమార్,మండల కాంగ్రెస్ నాయకులు, రైతు సోదరులు తదితరులు పాల్గొన్నారు.



# ఆపరేషన్ కగార్ ను ఆపివేసి శాంతి చర్చలు జరపాలి..

- కర్రి గుట్టల నుండి కేంద్ర బలగాలను వెనక్కి పంపాలి...
- రౌండ్ టేబుల్ సమావేశంలో రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, ప్రజాస్వామిక హక్కుల సంఘాలు డిమాండు..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 30 (అక్షరంన్యూస్)
మంచికంటి భవన్లో బుధవారం వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. 'ఆపరేషన్ కగార్' ను వెంటనే ఆపేయాలని, ఆదివాసులపై జరుగుతున్న దాడిని నిలిపివేసి శాంతి చర్చలు జరపాలని, అదేవిధంగా ఆపరేషన్ కర్రిగుట్టలు పేరుతో కొనసాగిస్తున్న కేంద్ర బలగాలను వెంటనే వెనక్కి తీసుకురావాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు - మావోయిస్టు పార్టీ కాల్పుల విరమణ పాటించి శాంతి చర్చలు జరపాలని కోరడం జరిగింది. శాంతీయుత వాతావరణం నెలకొల్పడమే ప్రభుత్వాల లక్ష్యంగా ఉండాలనీ, ప్రభుత్వాలు రాజ్యాంగబద్ధంగా వ్యవహరించి శాంతియుత వాతావరణం నెలకొల్పి ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలి. రాజ్యాంగానికి లోబడి వ్యవహరించాలి. పారా మిలిటరీ బలగాలతో బల ప్రయోగంతో కాకుండా శాంతి చర్చల ద్వారా సమస్య పరిష్కారం జరిగేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించాలని కోరుతున్నాం. ఈ రౌండ్ సమావేశంలో మే 2న ఉదయం 9 గంటలకు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద మానవహారం నిర్వహించాలని, అన్ని మండల కేంద్రాలలో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా రౌండ్ టేబుల్ సమావేశంలో తీర్మానించడం జరిగింది. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి ప్రముఖ విద్యావేత్త రవి మారుత్, కాకి భాస్కర్, కిషన్ నాయక్ అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సీఐటీయూ జాతీయ నాయకులు సాయిబాబా, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వర్లు, సీపీఐ జిల్లా నాయకులు సింగు నరసింహారావు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు అవునూరి మధు, జిల్లా కార్యదర్శి రాజేంద్రప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోట్ల నాగేశ్వర్ రావు, బిఆర్ఎస్ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, బిచ్చాల తిరుమలరావు, మేకల సుగుణరావు, పాషా, టిజెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్రావు, ఖమ్మం బారసోసియేషన్ ప్రెసిడెంట్ తొండపు వెంకటేశ్వర్లు, ప్రముఖ విద్యావేత్త ఐవి రమణరావు, లక్ష్మయ్య, సమతా శ్రీధర్, తెలంగాణ పీపుల్స్ జేఏసీ జిల్లా కన్వీనర్ దేవిరెడ్డి, విజయ్, జర్నలిస్టు యూనియన్ జిల్లా కార్యదర్శి చిర్రా రవి, పౌర హక్కుల సంఘం రాష్ట్ర నాయకులు విప్లవ కుమార్, హెచ్ఆర్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఖాదర్ బాబు, బీసీ సంఘం నాయకులు పెరుగు వెంకటరమణ, ముస్లిం జేఏసీ నాయకులు అబ్దుల్ రెహమాన్, తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా ఉపాధ్యక్షులు నరేందర్, మోదం వెంకన్న, పిడిఎస్ జిల్లా కార్యదర్శి మస్తాన్, టిఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు పేర్ల మధు, ఎర్ర శ్రీను, బండారు రమేష్, లక్ష్మీనారాయణ, లక్ష్మక్క, తలారి శ్రీను, దాసరి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



# కార్మికుల శ్రమే అభివృద్ధికి మూలస్తంభం.. మాజీ ఎంపీ నామ

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 30 (అక్షరంన్యూస్)
అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం (మే డే) సందర్భంగా బిఆర్ఎస్ మాజీ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు కార్మిక కుటుంబాలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం మీడియా కు ఒక పత్రిక ప్రకటన విడుదల చేసారు. కార్మికులు దేశ నిర్మాణ శిల్పులని వారి శ్రమ లేకుండా అభివృద్ధి అసాధ్యమని పేర్కొన్నారు. కార్మికులు పని చేసే ప్రతిచోటా వారి వంతు శ్రమ, అంకితభావం నిండి ఉందన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు ప్రాణవాయువులా పనిచేసే ఈ వర్గాన్ని గుర్తించి, వారి హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పదిహేను, పదిహేడవ లోక్ సభల్లో తాను కార్మికుల హక్కుల కోసం, సింగరేణి సమస్యలు పైన లోక్ సభలో మాట్లాడటం జరిగిందని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం కార్మికుల సంక్షేమం పట్ల ప్రత్యేక దృష్టి సారించిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. కార్మికుల కోసం అనేక అభివృద్ధి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అలాగే అసంగటిత రంగ కార్మికులకు ప్రత్యేక గుర్తింపు కల్పించి వారికి సహాయం చేసే విధంగా నాడు అనేక కార్యక్రమాలు చేపట్టడం గర్వించదగిన విషయం అని పేర్కొన్నారు. ఇప్పటికీ పలు రంగాల్లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రత్యేక దృష్టి అవసరమని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సూచించారు.కార్మికుల పట్ల ఉన్న అసమానతలు తొలగించేందుకు ప్రతి ఒక్కరి కృషి అవసరమని, కార్మికుల శక్తిని గౌరవించడమే నిజమైన అభివృద్ధికి నాంది అని అన్నారు. దేశ అభివృద్ధికి జీవనాధారమైన వారిని గౌరవించడం, వారికో భద్రమైన జీవితం కల్పించడం తో పాటు వారి జీవితాల్లో వెలుగు నింపాల్సిన అవసరం ఉందని అని నామ స్పష్టం చేశారు.



# బాధిత కుటుంబాలను పరామర్శించిన కోరం కనకయ్య, మల్లి బాబు యాదవ్

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 30 (అక్షరంన్యూస్)
కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దినేని రమేష్ కుమారుడు%ఎ%డా. మద్దినేని పవన్ కృష్ణ గత సంవత్సరం ఇదే రోజున రోడ్డు ప్రమాదంలో మరణించారు. వారికి స్మృతిగా బుధవారం జరిగిన సంవత్సరం కార్యక్రమంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని పవన్ కృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. మరియు గరిడేపల్లి గ్రామానికి చెందిన బట్టు శ్రీను ఇటీవల గుండెపోటుతో అకస్మాత్తుగా మరణించారు. ఈరోజు జరిగిన దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న వయసులో ప్రాణాలు కోల్పోయి ఆ కుటుంబాలకు తీరని లోటు మిగిల్చారని తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో షేక్ పతే మహమ్మద్,గింజల నర్సిరెడ్డి, దమ్మాలపాటి సత్యం జన్నారపు లింగయ్య, నల్లపునేని వినోద రావు యలమద్ది నరసింహారావు వల్లం కొండ బ్రహ్మం, మాగం వెంకటేశ్వర్లు, గుజ్జర్లపూడి రాంబాబు మాలోత్ బావ్ సింగ్, గుజ్జర్లపూడి రాంబాబు, అంబడిపూడి వెంకటేశ్వర్లు పాటి చిన్న లక్ష్మయ్య, ధనియాకుల హనుమంతరావు, దొడ్డ వేణు, వెంకటేశ్వర్లు, అనురాధ, నరసింహారావు అప్పయ్య ఉపేందర్, బట్టు నాను బట్టు రమేష్, తుమ్మ భాస్కర్, గోపి రాణి రాజేష్ రాము తదితర బంధుమిత్రులు పాల్గొన్నారు.



# సమగ్ర భూ సర్వే చేపట్టాలి ..

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 30 /తల్లాడ (అక్షరంన్యూస్)
తల్లాడ స్థానిక ఆర్బి గార్డెన్లో జరిగిన భూభారతి సదస్సులో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు సేలం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్రానంతరం 1948లో వచ్చిన కాసరా పహాని 1971లో వచ్చిన ఆర్ఓఆర్ 2020లో వచ్చిన ధరణి భూ సమస్యలపై శాశ్వత పరిష్కారాలు చూపలేదని 2025 భూభారత్ చట్టం కొన్ని సవరణలు చేసి సమగ్ర సర్వే చేసి భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని ఇప్పటికీ వందల సంవత్సరాలుగా భూమిపై సాగు చేసుకుంటున్న రైతుకు బంజర భూములు ఇనాం భూములు తెల్లగాగితాలపై కొనుగోలు చేసిన భూములకు ధరణి పరిష్కారం చూపలేదని 70 సంవత్సరాలుగా సాగులో ఉన్న చిన్న సన్న కారు రైతులకు ఇప్పటికీ పాస్ పుస్తకాలు లేక ప్రభుత్వం ఇస్తున్న రాయితీలకు పథకాలకు పేదల దూరం అవుతున్నారని 50 సంవత్సరాలకు పైబడి సాగుకు దూరంగా ఉన్న జమీందారుల పేర్లు 1971 మరియు 2020 ధరణిలో తిరిగి వారి పేర్లే నమోదయాయని వెంటనే ఈ సమస్యలపై ప్రభుత్వం సృష్టి సారించి శాశ్వత పరిష్కారాన్ని చూపాలని అన్నారు 2011లో కౌలు రైతులకు వచ్చిన ఆర్డినెన్సు కాంగ్రెస్ ఎన్నికల ముందు
చిన్న హామీని భూభారతిలో చట్టంలో చేర్చాలని అన్నారు సాగులో ఉన్న రైతుకు హక్కులు కల్పించడం ద్వారా పంటను అమ్ముకునే సమయంలో బ్యాంకుల ద్వారా రుణాలు ప్రభుత్వం ఇచ్చే రాయితీలకు రైతు బీమాకు అవకాశం వస్తుందని ఈ సమస్యలంటే శాశ్వత పరిష్కారం ఓ సమగ్ర సర్వ ద్వారానే సాధ్యపడుతుందని భూభారతి చట్టంలో మరిన్ని మార్పులు చేసి అందరికీ భూదార్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని అన్నారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు నల్లమోతు మోహన్ రావు పులి వెంకట నరసయ్య చల్ల నాగేశ్వరరావు రైతులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జమాల్‌ని పరామర్శించినసత్తుపల్లి ఎమ్మెల్యే శ్రీమతి మట్టా రాగమయి..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 30 /తల్లాడ (అక్షరంన్యూస్)
తల్లాడ గ్రామానికి చెందిన తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఇటీవల కాలంలో బైక్ స్కిడ్ అయ్యి కాల్ ప్యాక్చర్ కావడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న సత్తుపల్లి ఎమ్మెల్యే శ్రీమతి మట్టా రాగమయి దయానంద్ తల్లాడ లోని జమాల్ స్వగృహం కి వెళ్లి వారిని పరామర్శించి వారి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకొని మాట్లాడి త్వరగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్యవంతుడిగా కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి , గొడుగునూరి లక్ష్మీరెడ్డి, శ్రీనివాసరెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులందరూ పాల్గొన్నారు.

## చిరంజీవి సిరి సాత్విక ను ఆశీర్వదించిన టిజీ ఐడిసీ చైర్మన్ ముప్వా విజయబాబు



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 30 (అక్షరంన్యూస్)
ఖమ్మం: పిల్లి ముకేశ్, శ్రావణి దంపతుల కుమార్తె ఓణీల ఫంక్షన్ లో పాల్గొని చిరంజీవి సిరి సాత్విక ను ఆశీర్వదించిన టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

## వధువు, వరులను ఆశీర్వదించిన..టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 30 (అక్షరంన్యూస్)
ఖమ్మం: గొట్టిపర్తి నారాయణ నాగమణి దంపతుల ఆహ్వానం మేరకు
వారి ఇంట జరుగుతున్న పెండ్లి వేడుక లో పాల్గొని వధువు వరులను ఆశీర్వదించిన టిజీ ఐడిసి చైర్మన్ మువ్వా విజయబాబు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

## ఉదయం నిద్ర లేవగానే ఇలా చేస్తే గుండెపోటు వచ్చే ప్రమాదం తగ్గుతుంది..

మన శరీరంలోని అతి ముఖ్యమైన అవయవం గుండె. శరీరంలోని అన్ని భాగాలకు ఆక్సిజన్‌ను అందించడానికి గుండె పనిచేస్తుంది. ఆరోగ్యకరమైన శరీరానికి, గుండె ఆరోగ్యంగా ఉండటం చాలా ముఖ్యం. ఈ రోజుల్లో, అనారోగ్యకరమైన జీవనశైలి, చెడు ఆహారపు అలవాట్ల కారణంగా గుండె చాలా ప్రభావితమవుతోంది. మీ గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి మీరు ప్రతి ఉదయం ఏం చేస్తే మంచిదో ఇప్పుడు తెలుసుకుందాం..

### 30 నిమిషాలు నడవండి..

చెడు ఆహారపు అలవాట్ల కారణంగా, చాలా మంది కొలెస్ట్రాల్ పెరిగే సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. కొలెస్ట్రాల్ సమస్యను తగ్గించుకోవడానికి, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి. ఇది కాకుండా, ప్రతి ఉదయం కనీసం 30 నిమిషాలు నడవాలి.

### ఎన్ని అడుగులు వేయాలి?

ఆరోగ్యకరమైన గుండె కోసం, రోజుకు కనీసం 10,000 అడుగులు నడవాలి. ఉదయం నడక శరీరానికి మరిన్ని ప్రయోజనాలను అందిస్తుంది. రోజూ 10,000 అడుగులు నడవడం వల్ల చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. కొలెస్ట్రాల్ తగ్గించడం వల్ల గుండెపోటు ప్రమాదాన్ని తగ్గించవచ్చు.

### ఈ మూడు తినకండి

ఆరోగ్యకరమైన గుండె కోసం, మీ ఆహారంలో వీటిని తీసుకోవడం మంచిది కాదు. పిండి, చక్కెర, నూనె అనే ఈ 3 వస్తువులను ఎక్కువగా తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ సమస్య పెరుగుతుంది. మీ గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి ఫైబర్ ఆహారం తీసుకోండి. తాజా పండ్లు, కూరగాయలను మీ ఆహారంలో చేర్చుకోండి.

## శ్రీవిష్ణు పై విష్ణు సీరియస్




సోషల్ మీడియాలో మంచు ఫ్యామిలీపై ట్రోలింగ్ కాస్త ఎక్కువగా కనిపిస్తుంది. కొన్నాళ్ళుగా ఎవరికి హిట్స్ లేకపోవడం... ఫ్యామిలీ వివాదాలు కూడా తోడవడంతో ట్రోలర్స్‌కి ఫుల్ మసాలా దొరుకుతోంది. ఇప్పటికే వీటికి అలవాటు పడిపోయిన మంచు ఫ్యామిలీలో చాలామంది ఈ ట్రోలింగ్‌ని లైట్ తీసుకుంటున్నారు. కానీ, కొన్నిసార్లు నెటిజన్స్ లిమిట్స్ క్రాస్ చేయడం.. మంచు విష్ణు (%మీుఅష్త్రబ ఎఱంష్త్రఅబ%), మోహన్ బాబు సీరియస్ మోడ్ లోకి రావడం కూడా జరుగుతుంటుంది. అయితే ఇప్పటిదాకా బయటి వాళ్లే వీరి ఫ్యామిలీని సోషల్ మీడియాలో ట్రార్గెట్ చేసేవారు కానీ ఇప్పుడు ఇండస్ట్రీకి చెందిన వారూ మంచు ఫ్యామిలీని టార్గెట్ చేయడం దుమారం రేపుతోంది.

తాజాగా శ్రీవిష్ణు ( హీరోగా, అల్లు అరవింద్‌నిర్మించిన 'సింగిల్' మూవీ ట్రైలర్‌లో రెండు డైలాగులు మంచు ఫ్యామిలీ సెంటిమెంట్స్‌ని హర్ట్ చేశాయని టాక్ వినిపిస్తోంది. మంచు ఫ్యామిలీ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' టీజర్‌లో విష్ణు 'శివయ్యా' అని ఎమోషనల్‌గా అరిచే డైలాగ్ ఉంది. దాన్ని 'సింగిల్' ట్రైలర్‌లో శ్రీవిష్ణు కామెడీగా కాపీ కొట్టాడు. అంతే కాదు, ట్రైలర్ ఎండ్‌లో ఒక మగాడు ఒక అమ్మాయిని లవ్ చేస్తే, అతని లైఫ్ మంచు కురిసినట్లు అవుతుంది అనే డైలాగ్ ఉంది. ఇక్కడ 'మంచు' అనే వర్డ్‌ని ఒక బూతు మాటకి రిప్లేస్‌మెంట్‌గా యూజ్ చేశారని, ఇది మంచు ఫ్యామిలీని డైరెక్ట్‌గా టార్గెట్ చేయడమేనంటూ కొందరు వాదిస్తున్నారు.

మంచు విష్ణు భక్తితో 'కన్నప్ప'లో పలికిన సీరియస్ డైలాగ్‌ని కామెడీ చేయడం, పైగా మరో డైలాగ్‌తో ఇన్సల్టింగ్ వైబ్ ఇవ్వడంతో విష్ణు గట్టిగా రియాక్ట్ అయ్యాడట. అరవింద్ లాంటి సీనియర్ ప్రొడ్యూసర్ సినిమాలో ఇలాంటి డైలాగులు ఏంటి అని ఫైర్ అవుతున్నాడని తెలుస్తోంది. అంతే కాదు, 'సింగిల్' టీంకి లీగల్ నోటీసులు కూడా పంపే ఆలోచనలో ఉన్నాడని సమాచారం. ఈ డైలాగ్స్ కాంట్రవర్సీపై 'సింగిల్' టీం ఎలా రెస్పాండ్ అవుతుందో చూడాలి.

## వరుణ్ తో దక్షా ఐటమ్ సాంగ్....



మెగా కుటుంబంలో హీరోలంతా ఓ వైపు ఉంటే.. నేనొక్కడినే మరోవైపు అంటున్నారు వరుణ్ తేజ్ అప్పుడప్పుడూ మెగా రూట్ ఫాలో అయినా.. ఎప్పుడూ తనకంటూ సపరేట్ రూట్ వేసుకోడానికే ఇష్టపడుతుంటారు ఈ మెగా ప్రిన్స్. ఇప్పుడు కూడా ఇదే చేస్తున్నాడు. ఆ మధ్య రొటీన్ రూట్ ట్రై చేసినా.. ఇప్పుడు మాత్రం సమ్‌థింగ్ డిఫరెంట్ అంటున్నాడు. ఫలితంతో పని లేకుండా భిన్నమైన సినిమాలు చేస్తూ మెగా ఫ్యాన్స్ ను ఫిదా చేస్తున్నాడు. స్టోరీ సెలక్షన్ విషయంలో ప్రతీ సినిమాకి వ్యత్యాసం ఉండేలా తన నటనకి మరిన్ని పరీక్షలు పెట్టేలా పాత్రలు ఎంచుకుంటున్నాడు. అలాంటి మెగా హీరో ఇప్పుడు భయపెట్టేందుకు వచ్చేస్తున్నాడు. వరుసగా సినిమాలు బాక్సాఫీసు వద్ద ఫెయిల్ అవ్వటంతో పాటు మార్కెట్ దెబ్బతినటంతో కంబ్యాక్ కోసం వెయిట్ చేస్తున్నాడు. అందుకే 'కొరియన్ కనకరాజు గా హరర్ కామెడీతో నవ్వులతో పాటు భయపెట్టేందుకు వచ్చేస్తున్నాడు. ఇప్పటికే సినిమాకు కావాల్సినంత బజ్ ను క్రియేట్ చేశాడు. ఈ మూవీలో వరుణ్ కు జోడిగా రితికా నాయక్ ) నటిస్తోంది. అయితే మరింత గ్లామర్ ను యాడ్ చేసేందుకు మేకర్స్ వేస్తున్న స్కెచ్ హాట్ టాపిక్ గా మారింది.తన అందచందాలతో కుర్రాళ్లను అట్రాక్ట్ చేస్తున్న బోల్డ్ బ్యూటీ దక్షా నాగర్కర్ మేర్లపాక గాంధీ దర్శకత్వం వహిస్తున్న 'కొరియన్ కనకరాజు లో స్పెషల్ అట్రాక్షన్ గా నిలవనున్నట్లు తెలుస్తోంది. ఈ అందాల భామ వరుణ్ తో కలిసి ఓ స్పెషల్ సాంగ్ లో చిందులు వేయనుందట. హైదరాబాద్ లో వేసిన సెట్ లో సాంగ్ షూట్ జరుగుతుందట. ఈ విషయం తెలిసిన మెగా ఫ్యాన్స్ ఇప్పటి నుంచే ఖుషి అవుతున్నారు. ఈ ఐటమ్ సాంగ్ సూపర్ సక్సెస్ కావాలని కోరుకుంటున్నారు. దక్షా... 'బంగార్రాజు' మూవీలో తన గ్లామర్ తో అలరించింది. మరీ ముఖ్యంగా ప్రీ రిలీజ్ ఈవెంట్ లో నాగచైతన్య (%చీుస్త్రు జష్త్రుఖ్టుఅము%) తో చేసిన అల్లరి ఆడియెన్స్ ను తెగ ఆకట్టుకుంది. అంతేకాక 'జాంబి రెడ్డి? సినిమాలో కీలకపాత్ర పోషించింది. ఇప్పుడు వరుణ్ తో ఆడిపాడేందుకు సిద్ధమవుతోంది. ఈ పాట హిట్ అయితే... ఈ గ్లామర్ డాల్ కు మరిన్ని అవకాశాలు వచ్చే ఛాన్స్ ఉంది. చూడాలి మరి ఏం జరుగుతుందో.

# బాలయ్యతో సన్నీడియోల్ ఢీ

నటసింహం బాలకృష్ణ , బోయపాటి శ్రీను కాంబినేషన్లో తెరకెక్కుతున్న మరో మాస్ ఎంటర్టైనర్ 'అఖండ తాండవం' ఈ సినిమా గురించి అభిమానుల్లో ఇప్పటికే భారీ హైప్ నెల కొంది. మాస్ ఎంటర్‌టైన్‌మెంట్‌కు పెట్టింది పేరైన బోయపాటి ఈ మూవీతో మరోసారి తనదైన మేజిక్ చూపించేందుకు సిద్ధమవుతున్నారు. సెట్స్ నుంచి ఎప్పటికప్పుడు వస్తున్న అప్డేట్స్ సినిమాకు కావాల్సినంత బజ్ ను క్రియేట్ చేస్తున్నాయి. ఇప్పటికే మహా కుంభమేళా, హిమాల యాల్లో కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. త్వరలో జార్జియాలో సినిమాలకూ హైలెట్ గా నిలిచే సీన్లను తెరకెక్కించనున్నారు. ఇలాంటి టైంలో ఈ సినిమాకు సంబంధించి ఓ ఆసక్తికర వార్త సినీ వర్గాల్లో వైరల్‌గా మారింది.



రీసెంట్ గా బాలయ్య పద్మ భూషణ్ అవార్డును అందుకోవడంతో అతని అభిమానులు సంబరాలు చేసుకుంటున్నారు. ప్రెజెంట్ బాలయ్య కూడా ఆ జోష్ లో ఉన్నారు. ఇదిలా ఉంటే... వచ్చే వారం నుంచి జార్జియా (%+వశీతీస్త్రఞు%) లో 'అఖండ -2'కు సంబంధించిన యాక్షన్ పార్ట్ మొదలు పెట్టాలని అనుకుంటున్నారు. ఇప్పటికే బోయపాటి లోకేషన్స్ సెలెక్ట్ చేసినట్లు తెలుస్తోంది. గతంలో 'గౌతమీ పుత్ర శాతకర్ణి' మూవీ (%+ఖ్యుఎఱజూబ్‌తీు రాఖ్యుఞుతీఅఱ%) షూటింగ్ చేసిన లోకేషన్ లో 'అఖండ-2' చిత్రీకరణ కూడా జరగుతుందని అంటున్నారు. ఇదే సమయంలో ఓ ఇంట్రెస్టింగ్ న్యూస్ వైరల్ గా మారింది. టీటౌన్ లో వినిపిస్తున్న టాక్ ప్రకారం... బాలీవుడ్ యాక్షన్ స్టార్ సన్నీ డియోల్ (%ూబఅఅవ ణవశీశ్రీ%) 'అఖండ 2' లో ఓ స్పెషల్ క్యారెక్టర్‌లో కనిపించబోతున్నారట. ఇది కేవలం గెస్ట్ రోల్ అయినప్పటికీ.. కొన్ని కీలకమైన సీన్స్‌లో సన్నీబాయ్ తనదైన పెర్ఫార్మెన్స్ ను చూపించనున్నారని టాక్. అంతేకాదు ఈ పాత్ర... 'అఖండ' యూనివర్స్‌లో మూడో భాగానికి దారి తీసే కీలక అంశంగా ఉంటుందని చెబుతున్నారు.

జార్జియాలో మొదలు కానున్న షెడ్యూల్ లోనే సన్నీ డియోల్ గెస్ట్ రోల్‌కు సంబంధించిన సన్నివేశాలను చిత్రీకరించే అవకాశం ఉందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇటీవల 'జాట్' (%జీుఫ్% ) సినిమాతో బాలీవుడ్‌లో మంచి విజయం సాధించిన సన్నీ డియోల్, ఇప్పుడు సౌత్ ఇండియన్ ఆడియెన్స్‌ను కూడా ఆకట్టుకునేందుకు రెడీ అవుతున్నట్లు తెలుస్తోంది. అదే విధంగా పవర్ ఫుల్ రోల్ లో ఆది పినిశెట్టి (%ూఖుఎష్త్రఱ్రాఱఅఱంవ్‌ఎ% ) కూడా కనిపించబోతున్నాడు.

మొత్తంగా బాలయ్య యాక్షన్ డోస్, బోయపాటి మాస్ డైరెక్షన్, సన్నీ డియోల్ సర్‌ప్రైజ్ ఎంట్రీ కలిసి 'అఖండ 2'కు మరింత హైప్ ను క్రియేట్ చేస్తున్నాయి. ఈ కాంబో థియేటర్లలో ఎలాంటి సందడి చేస్తుందో చూడాలని ఫ్యాన్స్ ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు. అయితే ఈ విషయంపై అఫీషియల్ అనౌన్స్ మెంట్ ఎప్పుడు వస్తుందనేది ఆసక్తికరంగా మారింది.

# మోహన్ లాల్ కే అది సాధ్యం

మోహన్ లాల్ . కుర్ర హీరోలకు టఫ్ ఫైట్ ఇస్తున్నాడు. ఆరుపదుల వయసులో బ్యాక్ టు బ్యాక్ ప్రాజెక్ట్స్ అనౌన్స్ చేస్తున్నాడు. ఒక సినిమా కంప్లీట్ అవ్వగానే... మరో సినిమాను సెట్స్ పైకి తీసుకెళ్తున్న సూపర్ స్టార్ అదే టెంపోను కొన్నేళ్ళుగా కంటిన్యూ చేస్తున్నాడు. ఇప్పటికి ఎన్నో వండర్స్ తో పాటు బాక్సాఫీస్ దగ్గర సరికొత్త రికార్డులు క్రియేట్ చేసి వావ్ అనిపించుకున్నాడు. కుర్ర హీరోలకు సైతం సాధ్యం కానీ సరికొత్త రికార్డులను సృష్టిస్తూ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారుతున్నాడు.




మొన్నటి కి మొన్న 'ఎల్ 2 ఎంపురాన్' తో హిట్ ను సొంతం చేసుకున్నాడు. ఎన్నో వివాదాలు చుట్టు ముట్టినా బాక్సాఫీస్ దగ్గర తగ్గేదే లే అన్నట్లు కలెక్షన్ల వర్షం కురిసింది. ఇక రీసెంట్ గా 'తుడరుమ్' తో వచ్చి బాక్సాఫీస్ కింగ్ గా మారిపోయాడు. ఫ్యామిలీ డ్రామాగా తెరకెక్కిన ఈ మూవీకి మలయాళంలో మంచి విజయం దక్కింది. తెలుగులోనూ అదే పేరుతో ఈ సినిమా డబ్ అయ్యింది. రీసెంట్ గా కేరళలో మొదటి నాలుగు రోజుల్లోనే అత్యధిక వసూళ్లతో పాటు ఆడియెన్స్ మెప్పు పొందిన సినిమాలు మోహన్ లాల్ వే కావడం విశేషం.



ఈ విషయంలో ఫస్ట్ ప్లేస్ లో 'ఎల్ 2: ఎంపురాన్' నిలిచింది. ఈ సినిమాను కేవలం నాలుగు రోజుల్లో 25.65 లక్షల మంది వీక్షించారు. రెండో స్థానంలో 'లూసిఫర్' (%ూబఎఱటవతీ%) మూవీ నిలిచింది. మొదటి నాలుగు రోజుల్లో 18.7 లక్షల మంది ఈ సినిమాను చూశారు. ఇక మూడో స్థానంలో రీసెంట్ గా రిలీజైన 'తుడరుమ్' చేరింది. ఈ సినిమాను నాలుగు రోజుల్లో 17 లక్షల మంది వీక్షించారు. ఇలా అత్యధికమంది ప్రేక్షకులు చూసిన మూడు చిత్రాలు మోహన్ లాల్ వే కావడం విశేషం. ఈ మధ్య సినిమాలకు లభిస్తున్న ఆదరణను కేవలం కలెక్షన్స్ తో కాకుండా... ఇలా ఎంత మంది ఆ సినిమాను చూశారు, మొత్తంగా ఎన్ని టిక్కెట్లు తెగాయి అనే దానితో లెక్కలు వేస్తున్నారు. ఆ రకంగా మోహన్ లాల్ సినిమాలు మూడు అగ్రస్థానంలో నిలవడం విశేషమనే చెప్పాలి. మరి రాబోయే రోజుల్లో ఈ హీరో ఈ రికార్డ్ ను బ్రేక్ చేస్తాడో చూడాలి.

# జైలర్-2లో రజనీతో బాలయ్య

## కోలీవుడ్‌లో తాజా చర్చ

జనీకాంత్ జైలర్ సినిమాలో అనేకమంది స్టార్ నటులు తారసపడతారు. మోహన్ లాల్ వంటి దిగ్గజ నటులు ఇందులో కనిపిస్తారు. ఇప్పుడు జైలర్-2 తెరకెక్కుతోంది. ఈ సినిమాలో బాలకృష్ణ కూడా నటించబోతున్నారన్న వార్త బాలయ్య అభిమానుల్లో జోష్ నింపింది. రజనీకాంత్ ,బాలకృష్ణ కలిసి తెరపై సందడి చేయబోతున్నారని కోలీవుడ్ వర్గాలు అంటున్నాయి. నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వంలో రజనీకాంత్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'జైలర్2' మూవీ షూటింగ్ ఇటీవలే ప్రారంభమైంది. ఇందులో ఓ కీలక పాత్ర కోసం నందమూరి బాలకృష్ణను చిత్ర బృందం సంప్రదించిందట. అందుకు ఆయన సుముఖత వ్యక్తం చేసినట్లు- తమిళ చిత్ర వర్గాలు పేర్కొంటున్నాయి. అయితే, దీనిపై చిత్ర బృందం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటనా వెలువడలేదు. రజనీ-నెల్సన్ కాంబినేషన్‌లో వచ్చిన యాక్షన్ కామెడీ ఫిల్మ్ 'జైలర్' బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకున్న సంగతి తెలిసిందే. నెల్సన్ టేకింగ్, ఎలివేషన్స్‌కు తోడు రజనీకాంత్ స్టైలిష్ నటన సినిమాకు అదనపు బలాన్ని ఇచ్చింది. ఆ మూవీ కొనసాగింపుగా 'జైలర్2' రూపొందుతోంది. తొలి భాగంలో శివరాజ్‌కుమార్, మోహన్‌లాల్, జాకీష్రాఫ్ వంటి నటీనటులు సినిమాను మలుపుతిప్పే అతిథి పాత్రల్లో మెరిశారు. ఇప్పుడు అలాంటి పాత్రనే బాలకృష్ణ పోషించబోతున్నారని టాక్. జైలర్'లోనూ బాలకృష్ణను తీసుకుందామని తాను అనుకున్నట్లు నెల్సన్ ఓ సందర్భంలో చెప్పారు. అయితే, బాలకృష్ణకు ఉన్న ఇమేజ్‌ను దృష్టిలో పెట్టుకుని ఆ పాత్రను తీర్చిదిద్దలేకపోవడంతో ముందుకు వెళ్లలేదని అన్నారు. ఇప్పుడు నెల్సన్ ఆ పని పూర్తి చేసినట్లు తెలుస్తోంది.



# పంజాబ్ కింగ్స్‌కు ఆరో విజయం

**- 4 వికెట్ల తేడాతో చెన్నై ఓటమి**

**- నేడు రాజస్థాన్‌తో ముంబై 'ఢీ'**



చెన్నై, ఏప్రిల్ 30: ఐపీఎల్ 18వ సీజన్‌లో పంజాబ్ కింగ్స్ ఆరో విజయాన్ని అందుకుంది. బుధవారం చిదంబరం స్టేడియం వేదికగా చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ 4 వికెట్ల తేడాతో గెలుపొందింది. తొలుత బ్యాటింగ్ చేసిన చెన్నై సూపర్ కింగ్స్ 20 ఓవర్లలో 190 పరుగులకు ఆలౌటైంది. సామ్ కర్రన్ (47 బంతుల్లో 88) విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడగా.. డెవాల్డ్ బ్రెవిస్ (32) పర్వాలేదనిపించాడు. పంజాబ్ బౌలర్లలో యజ్వేంద్ర చాహల్ 4 వికెట్లు తీయగా.. అర్ష్‌దీప్, మార్కో జాన్సెన్ చెరో 2 వికెట్లు పడగొట్టారు. అనంతరం ఛేదనకు దిగిన పంజాబ్ కింగ్స్ 19.4 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 194 పరుగులు చేసింది. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (72) మరోసారి రాణించగా..ప్రభ్‌సిమ్రన్ (54) అర్ధసెంచరీ చేశాడు. చెన్నై బౌలర్లలో ఖలీల్ అహ్మద్, పతిరానా చెరో 2 వికెట్లు తీశారు. ఓటమితో చెన్నై సూపర్ కింగ్స్ సీజన్ నుంచి నిష్క్రమించిన తొలి జట్టుగా నిలిచింది. నేడు జరగనున్న మ్యాచ్‌లో రాజస్థాన్‌తో ముంబై ఇండియన్స్ తలపడనుంది.

# ఇంగ్లాండ్ పర్యటనకు బోర్డు ప్లాన్

**రజత్ పాటిదార్, కరుణ్ నాయర్‌లపై దృష్టి**



ఐపీఎల్ 2025 ముగిసిన తర్వాత, టీం ఇండియా ఐదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్ కోసం ఇంగ్లాండ్‌లో పర్యటిస్తుంది. భారత జట్టు ఇంగ్లాండ్ పర్యటనకు బీసీసీఐ సన్నాహాలు ప్రారంభించింది. ఐదు టెస్ట్‌ల సిరీస్, దానికి ముందు జరిగే ఇండియా 'ఎ' పర్యటన కోసం బోర్డు ఆటగాళ్ల పేర్లను సిద్ధం చేసింది. టైమ్స్ ఆఫ్ ఇండియా ప్రకారం, రోహిత్ శర్మ ఇండియా 'ఏ', టెస్ట్ జట్ల కోసం ఎంపిక చేసిన దాదాపు 35 మంది ఆటగాళ్ల షార్ట్‌లిస్ట్‌లో చోటు దక్కించుకున్నాడు. టెస్ట్ జట్టులో అతని స్థానం గురించి ఊహాగానాలు వినిపిస్తున్న సంగతి తెలిసిందే. ఇంత ముఖ్యమైన పర్యటనలో అతన్ని కెప్టెన్సీ నుంచి తొలగించడానికి జట్టు సిద్ధంగా ఉందో లేదో సెలెక్టర్లు, బోర్డు ఇప్పటికీ ఖచ్చితంగా చెప్పలేకపోతున్నట్లు తెలుస్తోంది. బోర్డు ఇంగ్లాండ్ పర్యటనను ప్లాన్ చేయడం ప్రారంభించింది. మే రెండవ వారం నాటికి సెలెక్టర్లు జట్లను ఎంపిక చేసే అవకాశం ఉంది. సెలెక్టర్లకు అతిపెద్ద తలనొప్పి ఏమిటంటే, 5 లేదా 6వ స్థానంలో స్థిరమైన మిడిల్ ఆర్డర్ టెస్ట్ బ్యాట్స్‌మన్‌ను కనుగొనడమే. ఈ స్థానానికి సెలెక్టర్లు రజత్ పాటిదార్, కరుణ్ నాయర్‌లను చూస్తున్నారంట. మే 25న ఐపీఎల్ ముగిసిన వారం తర్వాత ప్రారంభం కానున్న ఇండియా 'ఎ' సిరీస్‌లో వీరిద్దరినీ రంగంలోకి దింపే ఛాన్స్ ఉంది. ఆసక్తికరంగా, శ్రేయాస్ అయ్యర్, అక్షర్ పటేల్‌లను ఇంకా షార్ట్‌లిస్ట్‌లో చేర్చలేదంట. బీసీసీఐ వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం- ఈ సిరీస్ సమయంలో బలమైన కెప్టెన్ అవసరమని బోర్డు భావిస్తున్నందున రోహిత్ ఈ పర్యటనకు వెళ్లే అవకాశం ఉంది. ఇది ఆస్ట్రేలియా పర్యటన వలె కష్టంగా ఉండే అవకాశం ఉంది. మిడిల్ ఆర్డర్‌లో సర్ఫరాజ్ ఖాన్ సామర్థ్యంపై జట్టు యాజమాన్యం చాలా తక్కువ నమ్మకం చూపించింది. నాయర్, పాటిదార్ రెడ్ బాల్ ఆటగాళ్ళు, మంచి ఫామ్‌లో ఉన్నారు. వీరిలో కనీసం ఒకరు ఇండియా 'ఎ' జట్టులో ఉంటారని భావిస్తున్నారు. అయ్యర్ విషయానికొస్తే, టెస్ట్ క్రికెట్‌లో అతని పేలవమైన ప్రదర్శన ఆధారంగా గత సంవత్సరం అతనిని తొలగించారు. తుది నిర్ణయం ఇంకా తీసుకోలేదు.

# ఐపీఎల్‌కు ధోనీ గుడ్ బై చెప్పే సమయం వచ్చేసింది

**అడమ్ గిల్‌క్రిస్ట్ ఆసక్తికర వ్యాఖ్యలు**



చెన్నై సూపర్ కింగ్స్ సీనియర్ బ్యాటర్ మహేంద్రసింగ్ ధోనీ 43ఏళ్ల వయసులోనూ కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. అయితే ధోనీ ఐపీఎల్ రిటైర్మెంట్‌పై ఇప్పటికే అనేక సార్లు చర్చ జరిగింది. ఇదే ఆఖరి సీజన్ అంటూ గత రెండేళ్లుగా ధోనీ ఐపీఎల్ కెరీర్?పై ప్రచారం సాగుతోంది. కానీ, ఆ ప్రచారాలను కొట్టిపారేయడం, మళ్లీ కొత్త సీజన్?లో ధోనీ బరిలోకి దిగడం మామూలు విషయమైంది. తాజాగా అతడి ఐపీఎల్ కెరీర్?పై ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ అడమ్ గిల్?క్రిస్ట్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఐపీఎల్?కు ధోనీ గుడ్? బై చెప్పే సమయం వచ్చేసిందని గిల్ క్రిస్ట్ అభిప్రాయపడ్డాడు. 2025 సీజన్ తర్వాత ఐపీఎల్?కు ధోనీ రిటైర్మెంట్ ప్రకటించాలని అన్నాడు. క్రికెట్?కు, ఐపీఎల్?కు ధోనీ ఒక ఐకాన్ లాంటివాడని చెప్పిన గిల్లీ, ఇందులో అతడు కొత్తగా నిరూపించుకోవాల్సిందేమీ లేదని పేర్కొన్నాడు.'క్రికెట్?లో ధోనీ కొత్తగా నిరూపించుకోవాల్సింది ఏమీ లేదు. ఫ్యూచర్?లో ఏం చెయ్యాలో అతడికి తెలుసు. కానీ, వచ్చే ఏడాది ధోనీ ఐపీఎల్ బరిలోకి దిగాల్సిన అవసరం లేదు. ధోనీ నువ్వు ఓ ఛాంపియన్, వరల్డ్? క్రికెట్?కు ఐకాన్?లాంటివాడివి. లవ్? యూ' అని గిల్?క్రిస్ట్ పంజాబ్?తో మ్యాచ్ ముంగిట అన్నాడు.అయితే పలుమార్లు తన రిటైర్మెంట్ ప్రస్తావన రావడం వల్ల స్వయంగా ధోనీయే ఇటీవల దీనిపై స్పందించాడు. ఇప్పట్లో రిటైర్మెంట్ ప్రకటించేది లేదని అన్నాడు. 'ఇప్పటికిప్పుడు ఐపీఎల్‌కు రిటైర్మెంట్ ప్రకటించను. నేను ఇంకా ఐపీఎల్‌లో ఆడుతున్నా. ఈ విషయంపై ఏడాదికి ఒకసారి ఆలోచిస్తా. ప్రస్తుతం నాకు 43ఏళ్లు. జులైలో నా ఏజ్ 44ఏళ్లు వస్తాయి. ఇంకా ఆడాలా? వద్దా అని నిర్ణయించుకోవడానికి నాకు 10 నెలల టైమ్ ఉంది. నా రిటైర్మెంట్ ఎప్పుడు అని నిర్ణయించేది నేను కాదు, నా శరీరం. సీజన్ ప్రారంభానికి ముందు శరీరం సహకరిస్తుందనిపిస్తే ఆడతా. 'ఇక చాలు' అని అనిపించేంతవరకు కొనసాగుతాను' అని ధోనీ క్లారిటీ ఇచ్చేశాడు.కాగా, ప్రస్తుత సీజన్?లో చెన్నై పలవంగా ఆడుతోంది. తొమ్మిదింట రెండే విజయాలతో పాయింట్ల పట్టికలో చిట్ట చివరగా ఉంది. దీంతో ప్లేఆఫ్స్ చేరడం దాదాపు కష్టమే!

# పాక్ పట్ల బంగ్లాదేశ్ సానుభూతి!

**మే నెలలో పాకిస్థాన్‌లో బంగ్లాదేశ్ జట్టు పర్యటన**


ఒకవైపు పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత 28 మంది అమాయకుల హత్యలకు ప్రతిస్పందించడానికి భారత్ సిద్ధమవుతుండగా.. మరోవైపు పాకిస్థాన్ ప్రపంచం నుంచి ఒంటరిగా మారుతున్నట్లు కనిపిస్తోంది. కనీసం క్రికెట్ ఆడేందుకు ఏ పెద్ద జట్టు కూడా పాకిస్థాన్‌లో పర్యటించాలని నిర్ణయించుకోదు. ఇంతలో బంగ్లాదేశ్ పాకిస్థాన్ క్రికెట్ బోర్డు పట్ల సానుభూతి చూపిస్తున్నట్లు కనిపిస్తోంది. 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్ కోసం బంగ్లాదేశ్ జట్టు మే నెలలో పాకిస్థాన్‌లో పర్యటిస్తుందని పీసీబీ ప్రకటించింది.ఈ సిరీస్ మే 25 నుంచి జూన్ 3 వరకు ఫైసలాబాద్, లాహోర్‌లలో జరుగుతుంది. ఈ సిరీస్ మొదట్లో ఫ్యూచర్ టూర్స్ ప్రోగ్రామ్(%ఖీూ%) కింద మూడు వన్డేలు, మూడు టీ20లను కలిగి ఉండాలని షెడ్యూల్ చేయబడింది. కానీ ఇప్పుడు 5 టీ20లు ఆడనున్నట్లు నిర్ణయించబడిందని.. ఈ సిరీస్ ఎఫ్టీపీలో భాగమని పీసీబీ ఒక ప్రకటనలో వెల్లడించింది. ఇందులో మొదట వన్డేలు, మూడు టీ20 మ్యాచ్‌లు ఉండేవి.అయితే వచ్చే ఏడాది జరగనున్న ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచ కప్‌ను దృష్టిలో ఉంచుకుని వన్డేలకు బదులుగా మరో రెండు టీ20 మ్యాచ్‌లను నిర్వహించడానికి రెండు బోర్డులు పరస్పరం అంగీకరించాయి. 17 సంవత్సరాల విరామం తర్వాత ఇక్బాల్ స్టేడియం అంతర్జాతీయ క్రికెట్‌ను స్వాగతించనుంది. 1978, 2008 మధ్య ఇక్కడ 24 టెస్ట్ మ్యాచ్‌లు, 16 వన్డే మ్యాచ్‌లు జరిగాయి. ఈ చారిత్రాత్మక వేదికలో చివరి అంతర్జాతీయ మ్యాచ్ ఏప్రిల్ 2008లో బంగ్లాదేశ్, పాకిస్థాన్ మధ్య వన్డే మ్యాచ్ జరిగింది. గత సంవత్సరం సెప్టెంబర్‌లో మొదటి ఛాంపియన్స్ వన్డే కప్, గత నెలలో జాతీయ టీ20 కప్‌ను ఈ మైదానంలో విజయవంతంగా నిర్వహించారు.ఈ సిరీస్‌లోని మొదటి, రెండో టీ20 మ్యాచ్‌లు మే 25, 27 తేదీలు ఇక్బాల్ స్టేడియంలో జరుగుతాయి.

# నిర్మాతగా వైవిధ్యమైన కథలు ఎంచుకుంటా

**శుభం సినిమాతో నిర్మాతగా మారిన సమంత**


నటిగా వైవిధ్యమైన పాత్రలతో అలరించిన సమంత నిర్మాతగానూ తొలి అడుగు వేసేందుకు సిద్ధమైంది. తన సొంత నిర్మాణ సంస్థ ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ పతాకంపై నిర్మించిన తొలి సినిమా 'శుభం' మే 9న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. ఒకే రకమైన చిత్రాలకు పరిమితం కావాలని నేను అనుకోవడం లేదు. ఎన్నో కథలు వినడానికి సిద్ధంగా ఉన్నాను. ఒక మహిళగా నాకు ఎలాంటి చిత్రాలు నచ్చుతాయో అలాంటి వాటిని నిర్మించాలని భావిస్తున్నా. రొటీ-న్‌కు భిన్నమైన కథలను రూపొందిస్తానని తెలిపారు. 'శుభం' సినిమా కచ్చితంగా ప్రేక్షకుల ఆదరణ సొంతం చేసుకుంటుందని నమ్మకం ఉందన్నారు. సినిమా బండి' ఫేమ్ ప్రవీణ్ కంద్రేగుల 'శుభం'ని తెరకెక్కించారు. హర్షిత్ రెడ్డి, గవిరెడ్డి శ్రీనివాస్, చరణ్ పేరి, శ్రియ కొంతం, శ్రావణి లక్ష్మి తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. వినోదం నిండిన హారర్ థ్రిల్లర్‌గా ముస్తాబైనట్లు ట్రైలర్ ఆధారంగా అర్థమవుతోంది. ఓ ఊర్లోని మహిళలంతా ఒక సీరియల్ చూస్తూ దెయ్యం పట్టినట్లు-గా ప్రవర్తించడం.. వాళ్ల బారి నుంచి ప్రాణాలు కాపాడుకునేందుకు ఆ ఊర్లోని మగవాళ్లంతా అష్టకష్టాలు పడటం.. ఆఖర్లో సమంత మాతాజీగా ప్రత్యేక పాత్రలో కనిపించడం -ట్రైలర్‌లో ఆకర్షణగా నిలిచాయి. అయితే నటిగా కంటే నిర్మాతగానే ఎక్కువ విషయాలు నేర్చుకున్నట్లు తెలిపారు. రిస్క్ తీసుకుంటేనే జీవితంలో ముందుకు సాగుతామన్నారు. రిస్క్ తీసుకోకుండా అభివృద్ధిని ఆశించలేం. నాకు సవాళ్లను ఎదుర్కోవడం ఇష్టం. ఎన్నోసార్లు రిస్క్ తీసుకున్నాను. 15 సంవత్సరాల నా కెరీర్‌లో కథల గురించి తెలుసుకున్నాను. ఆ అనుభవంతోనే నిర్మాతగా మారాను. నాకు మంచి టీమ్ దొరికింది. సినిమాలో భాగమైనప్పుడు నటిగా కంటే నిర్మాతగా ఎక్కువ బాధ్యతలు ఉంటాయని అర్థమైంది. ఎన్నో విషయాలను పరిశీలించాలి. నేను ఈ సినిమా షూటింగ్ సమయంలో ప్రొడ్యూసర్‌గా ఎన్నో విషయాల గురించి సమగ్రంగా తెలుసుకున్నాను. ఇంకా తెలుసు కోవాల్సిన అంశాలు ఎన్నో ఉన్నాయని భావిస్తున్నట్లు చెప్పారు.

## శర్వానంద్, సంపత్ నంది భోగి




ఛార్మింగ్ స్టార్ శర్వానంద్ డైరెక్టర్ సంపత్ నంది కాంబినేషన్ లో కె. కె. రాధామోహన్ నిర్మిస్తున్న చిత్రం టైటిల్ ఖరారైంది. 1960 బ్యాక్ డ్రాప్ లో రూపుదిద్దుకోబోతున్న ఈ సినిమాకు 'భోగి' అనే పేరు పెట్టారు. ఈ సందర్భంగా మేకర్స్ ఓ గ్లింప్స్ ను రిలీజ్ చేశారు. ఇది సినిమా మీద ఆసక్తిని పెంచేలా ఉంది. దర్శకుడు సంపత్ నంది విధి, పోరాటం, మార్పు అనే కథను నరేట్ చేస్తుండగా ఈ వీడియో సినిమా ఎసెన్స్ చూపిస్తుంది. శర్వా ఆ కథను ఆసక్తిగా వింటూ, ధైర్యం, యుద్ధాలతో నిండిన ఒక ప్రపంచాన్ని ఊహించుకుంటాడు. కీలక ఘట్టంగా ఒక ఖడ్గం ప్రయాణం మొదలవుతుంది. అలా 'భోగి' టైటిల్ రివిల్ అవుతుంది. ఈ టైటిల్ కొత్త శక్తి, తిరుగుబాటును ప్రజెంట్ చేస్తోంది. వీడియోలో ప్రజెంట్ చేసినట్లుగా శర్వా నెవర్ బిఫోర్ పాత్రలోకి అడుగుపెడుతున్నారు.

## తెలుగు, కన్నడ భాషల్లో కిల్లర్



"శుక్ర మాటరాని మౌనమిది ఏ మాస్టర్ పీస్ వంటి డిఫరెంట్ సినిమాలతో మూవీ లవర్స్ దృష్టిని ఆకట్టుకుంటున్నాడు దర్శకుడు పూర్వాజ్ తాజాగా అతను 'కిల్లర్' పేరుతో సై-ఫై యాక్షన్ థ్రిల్లర్ మూవీని రూపొందిస్తున్నాడు. ఈ చిత్రంలో తనే హీరో కావడం విశేషం. జ్యోతి పూర్వజ్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాలో విశాల్ రాజ్, దశరథ, చందూ, గౌతమ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. పూర్వాజ్ ప్రజయ్ కామత్, ఎ. పద్మనాభరెడ్డి సంయుక్తంగా నిర్మిస్తున్న రెండో సినిమా ఇది.

తాజాగా 'కిల్లర్' మూవీ గ్లింప్స్ ను తెలుగుతో పాటు కన్నడ భాషల్లో మేకర్స్ రిలీజ్ చేశారు. మైథాలజీ, సైన్స్ ఫిక్షన్, సూపర్ హీరో... ఇలాంటి ఎలిమెంట్స్ తో గ్లింప్స్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. ఈ గ్లింప్స్ ను గమనిస్తే... ఇందులో ప్రాచీన వైమానిక శాస్త్రంలో ఆశ్చర్యపరిచే మానవ మేధస్సు రహస్యాలు వెల్లడించారు. ఆత్మ కలిగిన యంత్రాలు చూస్తారంటూ వైమానిక శాస్త్రంలో చెప్పిందే నిజం కాబోతోందా? అంటూ ఈ గ్లింప్స్ ప్రారంభమైంది. డి బౌండ్ అనే డిజార్డర్ తో బాధపడుతున్న హీరోయిన్ రాయ్, పూర్తిగా కోలుకుంటే పునర్జన్మ ఎత్తినట్లే అని, అప్పుడు ఆమెకు ఎదురు నిలవడం ఎవరి వల్లా కాదని గ్లింప్స్ లో చూపించారు. సూపర్ షీ క్యారెక్టర్ లో జ్యోతి రాయ్ చేసిన స్టన్నింగ్ యాక్షన్, సెటిల్డ్ పర్ ఫార్మెన్స్ హైలైట్ గా కానున్నాయి. లవ్, రొమాన్స్, రివేంజ్, ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్, థ్రిల్లర్ అంశాలతో ఈ సినిమా రూపొందించినట్లు గ్లింప్స్ చూస్తే తెలుస్తోంది. మొదలెడదామా అంటూ గ్లింప్స్ చివరలో హీరో, డైరెక్టర్ పూర్వాజ్ పవర్ ఫుల్ డైలాగ్ తో ఆకట్టుకున్నారు. హై క్వాలిటీ మేకింగ్, వీఎఫ్ఎక్స్ గ్లింప్స్ కు ఆకర్షణగా నిలిచాయి. ప్రస్తుతం చిత్రీకరణ తుది దశకు చేరుకుంటున్న 'కిల్లర్' సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతోంది.

## కుల్దీప్, రింకూ 'చెంపదెబ్బ' కాంట్రవర్సీ..

ఐపీఎల్ అంటే ఉత్కంఠ మ్యాచ్?లే కాదు, కాంట్రవర్సీలకు కేరాఫ్ అడ్రస్. ఈ నేపథ్యంలోనే ప్రస్తుత సీజన్?లోనూ దిల్లీ క్యాపిటల్స్- కోల్?కతా నైట్?రైడర్స్? మ్యాచ్?లో అనూహ్య ఘటన జరిగింది. ఈ మ్యాచ్ అనంతరం దిల్లీ ప్లేయర్ కుల్దీప్, కేకేఆర్ ఆటగాడు రింకూ సింగ్?ను రెండుసార్లు చెంపపై కొట్టాడు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. కుల్దీప్ చర్యలపై నెటిజన్లు ఫైర్ అవుతున్నారు. ఇది క్రీడా స్ఫూర్తికి విరుద్ధం అని కామెంట్ చేస్తున్నారు.ఈ క్రమంలో దిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీ తాజాగా ఈ కాంట్రవర్సీకి చెక్ పెట్టింది. ఈ ఇద్దరూ కలిసి ఉన్న వీడియో ఒకటి షేర్ చేసింది. ఈ వీడియోలో రింకూ- కుల్దీప్ హార్ట్ సింబల్స్?తో కెమెరాకు ఫోజు ఇస్తూ సరదాగా మాట్లాడుకుంటున్నారు. అంతేకాకుండా ఈ వీడియోకు ఓన్లీ ప్యార్ (ప్రేమ) అంటూ దిల్లీ క్యాపిటల్స్? క్యాప్షన్ కాసుకొచ్చింది. దీంతో నెటిజన్లు కూల్ అవుతున్నారు.మ్యాచ్ ముగిసిన తర్వాత కుల్దీప్- రింకూ సహా ఇతర ప్లేయర్లు కలిసి స్టేడియంలో మాట్లాడుకుంటున్నారు. అప్పటిదాకా నవ్వుతూ సరదాగా మాట్లాడిన కుల్దీప్ ఉన్నట్టుండి రింకూపై ఓ చెంప దెబ్బ వేశాడు. ఏం జరిగిందో తెలియని కోల్‌కతా ప్లేయర్ రింకూ ఆశ్చర్యానికి లోనయ్యాడు. అయినప్పటికీ ఈ విషయాన్ని తాను ఫన్నీగానే తీసుకున్నాడు. అయితే వెంటనే కుల్దీప్ మరోసారి కొట్టడం వల్ల రింకూ అసహనానికి లోనైనట్లు ఆ విడియోలో కన్పించింది.కాగా, మ్యాచ్ విషయానికొస్తే కోల్?కతా 14 పరుగుల తేడాతో నెగ్గింది. 205 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో దిల్లీ ఓవర్లన్నీ ఆడి 190-9 పరుగులకే పరిమితమైంది. ?డూప్లెసిస్ (62), అక్షర్ పటేల్ (43) రాణించారు. చివర్లో విప్రజ్ నిగమ్ (39) పోరాడినా ఫలితం దక్కలేదు. కేకేఆర్ బౌలర్లలో సునీల్ నరైన్ 3, వరుణ్ చక్రవర్తి 2, అనుకుల్ రాయ్, వైభవ్, రస్సెల్ తలో 1 వికెట్ దక్కించుకున్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609